# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక

సంపుటి: 01 | సంచిక: 182 | ఎడిటర్: మార్పు సాయికుమార్ | శుక్రవారం, 25 అక్టోబర్, 2024 | పేజీలు 08 | వేల రూ: 05/-

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను.

Janam Reporter

ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మరిన్ని వివరములకు: www.janamreporter.com

9398156948


## సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఖన్నా

- జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి రాష్ట్రపతి ఆమోదముద్ర
- నవంబర్ 11న సీజేఐగా ప్రమాణ స్వీకారం చేయనున్న జస్టిస్ ఖన్నా
- నవంబర్ 10న ముగియనున్న జస్టిస్ చంద్రచూడ్ పదవీకాలం



## వయసు నిర్ధారణకు ఆధార్ చెల్లుబాటుపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పు

- పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసింది.
- 2015లోని సెక్షన్ 94 ప్రకారం చనిపోయిన వ్యక్తి పుట్టిన తేదీని స్కూల్ సర్టిఫికెట్ల ఆధారంగా నిర్ణయించాలని స్పష్టం
- సుప్రీంకోర్ట్ తీర్పుతో బాధిత కుటుంబానికి రూ.19.35 లక్షల పరిహారం అందనుంది.



## దీపావళి పండుగ వేళ 7 వేల స్పెషల్ ట్రైన్స్

- తెలంగాణ, ఏపీ సహా ఆ రాష్ట్రాల ప్రజలకూ లబ్ధి..!
- అందులో ప్రత్యేకంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 1400 స్పెషల్ ట్రైన్లు నడిపించనున్నట్లు స్పష్టం చేశారు
- అదనంగా 2 లక్షల మంది ప్రయాణికులు లబ్ధి పొందనున్నారు.



# తెలంగాణ కేబినెట్ భేటీపై సర్వత్రా ఉత్కంఠ

- రైతులకు, ఉద్యోగులకు సంబంధించి కీలక నిర్ణయాలు
- కేబినెట్ భేటీ తర్వాత ప్రకటించే అవకాశం
- ముఖ్యంగా.. రైతులు, ప్రభుత్వ ఉద్యోగులకు భారీ శుభవార్తలు చెప్పే అవకాశం ఉన్నట్లు సమాచారం.
- అక్టోబర్ జీతంతో పాటు రెండు డీఏలు ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.
- రుణమాఫీతో పాటు రైతు భరోసాపై కూడా ప్రభుత్వం కీలక ప్రకటన చేసే అవకాశం



అక్టోబర్ 26వ తేదీన జరగబోయే తెలంగాణ మంత్రివర్గ సమావేశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 23న జరగాల్సి ఉండగా.. 26వ తేదీకి వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

## వికసిత్ భారత్ లక్ష్యం కావాలి

- మహిళా సాధికారతతోనే భవిష్యత్ అభివృద్ధి
- ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ



సూర్యాపేట(కలెక్టరేట్), అక్టోబరు 24 : భారతదేశం 2047 నాటికి అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని, అదే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆకాంక్షించారు. గురువారం సూర్యాపేట జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్‌లో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను సందర్శించారు. అనంతరం సమావేశ మందిరంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.

# పరి'శ్రమ' వృథా!

## పారిశ్రామిక అభివృద్ధికి విఘాతం

భూపాల పల్లిటౌన్, అక్టోబరు 24: దేశాభివృద్ధికి పరిశ్రమలు పట్టుగొమ్మలు. వాటి స్థాపన తోనే ఆర్థిక పురోగతి సాధ్యమని ప్రభుత్వాలు చెబు తుంటాయి. అందుకు ఔత్సాహికులకు ప్రోత్సహకాలు అందిస్త న్నామని చెప్పుకుంటాయి. తద్వారా నిరుద్యోగ సమస్యలను రూపుమాపేందుకు కృషి చేస్తున్నామని అంటుంటాయి. అయితే.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థ తి అందుకు భిన్నంగా ఉంది. పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహకాలు ఆచరణలో కానరావడం లేదు. రాయతీ లు రాక ఔత్సాహికులకు నిరాశ, నిస్పృహలకు గురవుతున్నారు. ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి.




- ఘాతం ఔత్సాహికులకు అందని ప్రోత్సాహం
- ఏళ్లతరబడి సబ్సిడీల కోసం ఎదురుచూపులు
- ప్రభుత్వాల నిర్లక్ష్యం..నిరుద్యోగులకు శాపం
- నిరాశ నిస్పృహల్లో భూపాలపల్లి జిల్లా యువత

## ధరల మోత



జగిత్యాల, అక్టోబరు 24 జిల్లాలో దీపా వళి టపాసుల ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. టపాసుల ధ రలు ఆకాశాన్నంటడంతో వినియోగదారులు నిరుత్సాహా నికి గురవుతున్నారు. పండుగ పూట పటాకులు కాలు ద్దామంటే జేబులు గుల్ల అవుతాయని ఆందోళన చెందు తున్నారు. చిన్న పెద్ద వృద్ధులతో సహా ఏదో ఒక టపా సులు కాల్చి ఆనంద పడుతుంటారు. ఇక పిల్లలైతే ఈ పండుగ ఎప్పుడోస్తుందని ఎదురు చూస్తుంటారు. చేతిలో డబ్బులు లేకపోయినా ఎలాగో అలా టపాసులు కొంటా రు. టపాకాయల అమ్మకాలు జరిగేది మూడు, నాలుగు రోజులు అయినప్పటికీ రూ. కోట్లలోనే లావాదేవీలు ఉం టున్నాయి. ఈ డిమాండ్‌ను క్యాష్ చేసుకునేందుకు రెగ్యు లర్ లైసెన్స్ వ్యాపారులు కాకుండా తాత్కాలిక లైసెన్స్‌లు పొంది దుకాణాలు పెట్టే వ్యాపారుల సంఖ్య కూడా ఎక్కు వగానే ఉంటుంది. అనధికార లెక్కల ప్రకారం జిల్లాలో రూ. 70 లక్షల నుంచి రూ. కోటి పైనే ఈ వ్యాపారం ఉం టుందని అంచనా ఉంది. అత్యధికంగా జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి తదితర పట్టణాలలో సా గుతుంది. తరువాత మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాం తాల్లో కూడా ఎక్కువగానే ఉంటుంది.




- కార్మికులకు అండగా లేబర్ కార్డులు
- జిల్లాలో 82,540 మంది పేరు నమోదు
- ప్రమాద మరణానికి రూ.6.30 లక్షల పరిహారం
- సాధారణ మరణానికి రూ.1.30 లక్షలు
- ఇప్పటివరకు 2,802 కార్మికుల కుటుంబాలకు ప్రయోజనం

బచ్చన్నపేట, అక్టోబరు 24 : భవన, నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల కు ప్రభుత్వం అందిస్తున్న లేబర్ గుర్తింపు కార్డులు కుటుంబాల్లో ధీమాను కల్పిస్తున్నాయి. కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం అ పథకాన్ని అమలుచేస్తోంది. 18 నుంచి 60ఏళ్ల వయస్సు కలిగిన భవన నిర్మాణ కార్మికులు అర్హు లవుతారు. ఈ చట్టం కింద ఇప్పటి వరకు జనగామ కార్మిక కార్యాలయంలో 82,540 మంది భవన నిర్మాణ కార్మికులుగా నమోదయ్యారు. ఇందులో పురు షులు 43,036, మహిళలు 39,504 మంది ఉన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాలంటే ఈ కార్డులు కార్మికులకు తప్పని సరి. తాపిమేస్త్రీలు, వండ్రంగి, వెల్డిం గ్, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, పెయింటర్లు, టైల్స్, వడ్డెర లు, ఇతర నిర్మాణాలలో పనిచేసే కార్మికులకు లేబర్ కార్డులను కార్మిక శాఖ ద్వారా జారీ చేస్తున్నారు. 1996 లో చట్టం అమల్లోకి రాగా, ఇప్పటి వరకు జనగామ జిల్లాలో సహాజ మరణం పొందిన 756 మంది కార్మి కుల కుటుంబాలకు రూ.1.30 లక్షల చొప్పుల లబ్ధి చేకూ రింది. భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని కుమార్తె ల వివాహాలకు 995 మందికి రూ.30వేల చొప్పున సంక్షే మ మండలి ద్వారా లబ్ధి పొందారు.

## మెట్రో స్టేషన్ అడ్డాగా గలీజ్ పనులు

- స్థానికుల ఫిర్యాదులతో రంగంలోకి దిగిన పోలీసులు
- కూకట్ పల్లి గర్ల్స్ పేరుతో బహిరంగంగా వ్యభిచారం
- బహిరంగంగానే.. వచ్చీపోయే వారితో భేరాలాడుతూ న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నారు.
- సుమారు 38 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.



# పరి'శ్రమ' వృథా!

భూపాలపల్లిటౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): దేశాభివృద్ధికి పరిశ్రమలు పట్టుగొమ్మలు. వాటి స్థాపన తోనే ఆర్థిక పురోగతి సాధ్యమని ప్రభుత్వాలు చెబు తుంటాయి. అందుకు ఔత్సాహికులకు ప్రోత్సహ కాలు అందిస్తు న్నామని చెప్పుకుంటాయి. తద్వారా నిరుద్యోగ సమస్యలను రూపుమాపేందుకు కృషి చేస్తున్నామని అంటుంటాయి. అయితే.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థ తి అందుకు భిన్నంగా ఉంది. పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహకాలు ఆచరణలో కానరావడం లేదు. రాయతీ లు రాక ఔత్సాహికులకు నిరాశ, నిష్పృహలకు గురవుతున్నారు. ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి. పునర్విభజనలో భాగంగా కొత్తగా ఏర్పడిన భూపాలపల్లి జిల్లాలో నాలుగేళ్లుగా స్వయం ఉపాధికోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు సబ్సిడీలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిశ్రమల స్థాపనకు ఈ నాలుగేళ్లకాలంలో ఔత్సాహికులకు సంబంధిత శాఖకు 300 మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో 216 మందికి సబ్సిడీలు పెండింగ్‌లోనే ఉన్నాయి. దీంతో పాత వారిని చూసి కొత్తవారెవరూ పరిశ్రమల శాఖ నుంచి లబ్ధిపొందేందుకు ఆసక్తి చూపడం లేదు. పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులకు ప్రభుత్వం రాయితీలతో రుణాలు మంజూరు చేస్తుంది. ఒక్కో యూనిట్‌కు రూ. 50 వేల నుంచి రూ. 3 కోట్ల లబ్ధి పొందే అవకాశం ఉంది. ఇందులో ఎస్సీ, ఎస్టీలు, మహిళలకు 45 శాతం, మిగతా వారికి 25 శాతం సబ్సిడీ ఉంటుంది. ఈ రుణాలతో చిన్న, పెద్ద తరహా పరిశ్రమల స్థాపనే కాకుండా వాహనాలు కొనుగో లు చేసి నిర్వహించుకొనే అవకాశం ఉంది. రైస్‌మి ల్లులు, విత్తన శుద్ధికేంద్రా లు, పాల ఉత్పత్తి కేంద్రా లు, జిన్నింగ్ మిల్లులు, ఇటుకల తయారీ కేంద్రాలు, పిండి గిర్నీలు, విస్తారాకుల తయారీ కేంద్రాలు తదితర పరిశ్రమలు స్థాపించుకోవచ్చు. ఇల్లాలో ఈ తరహా పరిశ్రమలు సుమారు 450 ఉన్నాయి. ఇంకా కొత్తగా 300 పైచిలుకు దరఖాస్తులు నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. సబ్సిడీల జారీలో అలసత్వం వహించడం వల్ల పరిశ్రమల స్థాపనకు ఆటంకాలు ఏర్పడుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పరిశ్రమల శాఖ నుంచి సబ్సిడీలు పొందడానికి ప్రతి ఏడాది వందల సంఖ్యలో నిరుద్యోగులు దరఖాస్తు చేసుకుంటారు. కానీ అధికారులు మాత్రం అందులో కొన్నింటిని మాత్రమే స్వీకరిస్తారు. సబ్సిడీ రుణం మంజూరైనప్పటికీ ఏళ్ల తరబడి వేచిచూడాల్సి వస్తోందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2021ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు రుణాలు పొందిన 122 మంది ఎస్టీలు, 94 మంది ఎస్సీలకు, ఇద్దరు జనరల్ నిరుద్యోగులకు సుమారు రూ. 17.50కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో లబ్ధిదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# దీపావళి పండుగ వేళ 7 వేల స్పెషల్ ట్రైన్స్

దేశంలో పండుగల సీజన్ నడుస్తోంది. మొన్నటివరకు బతుకమ్మ, దసరా పండుగలు ఘనంగా జరగ్గా.. ఇప్పుడు దీపావళితో పాటు ఛత్ పండుగలు వస్తున్నాయి. ఈ క్రమంలో.. ఆయా నగరాల్లో ఉద్యోగాలు చేసుకునే వాళ్లు సొంతూళ్లకు పయనమవుతున్నాయి. ఈ క్రమంలోనే.. రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. బతుకమ్మ, దసరా పండుగల కంటే.. దీపావళి పండుగను దేశమంతా ఘనంగా నిర్వహించుకుంటారు. ముఖ్యంగా నార్త్‌లో ఘనంగా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ.. ఏకంగా 7 వేల స్పెషల్ ట్రైన్లను నడిపించాలని నిర్ణయించింది. ఇందులో.. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 1400 ప్రత్యేక రైళ్లను నడిపించనుండగా.. ఉత్తర మధ్య రైల్వే పరిధిలో 3050 స్పెషల్ ట్రైన్స్‌ను నడపనున్నారు. ఈ ప్రత్యేక రైళ్ల ద్వారా అదనంగా మరో 2 లక్షల మంది.. రైళ్లలో ప్రయాణించే అవకాశం ఉంటుంది. ఈ మేరకు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్.. గురువారం (అక్టోబర్ 24న) రోజున మీడియా సమావేశంలో ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రత్యేక రైళ్ల వల్ల.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలతో పాటు.. బిహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల వారికి కూడా లబ్ధి చేకూరనుంది. అయితే.. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని తిరుపతి, నిజాముద్దీన్, విశాఖపట్నం, గోరఖ్‌పూర్, అగర్తలా, రక్సౌల్, నాగర్‌సోల్, దానాపూర్, సంత్రాగచి, శ్రీకాకుళం వంటి స్టేషన్లు ఉండే రూట్లలో ఈ స్పెషల్ ట్రైన్లను నడిపించనున్నట్టు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అయితే.. ప్రతి సంవత్సరం దీపావళి, ఛత్ పండుగల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు వివరించిన కేంద్ర మంత్రి.. గతేడాది కంటే ఈసారి ప్రత్యేక రైళ్ల సంఖ్యను పెంచినట్టు పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అయ్యప్ప భక్తులు చేపట్టనున్న శబరిమల యాత్ర కోసం ప్రత్యేకంగా.. భారత్ గౌరవ్ రైలును నడుపుతున్న ఇప్పటికే ఐఆర్సీటీసీ ప్రకటించింది. ఈ ప్రత్యేక ట్రైన్ ప్యాకేజీలో.. శబరిమల అయ్యప్ప దేవాలయంతో పాటు.. ఛోట్టనిక్కారా దేవి ఆలయాలు కూడా దర్శించుకునే అవకాశం ఉంటుంది. నవంబరు 16వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రారంభం కానున్న ఈ ప్రత్యేక రైలు.. తెలంగాణ, ఏపీలోని 10 రైల్వే స్టేషన్లలో ఆగనుంది. నల్గొండ, పిడుగురాళ్ల, గుంటూరు, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరులో ఈ రైలుకు స్టాప్స్ ఉన్నాయి. మొత్తంగా 4 రాత్రులతో 5 రోజుల పాటు ఈ ప్యాకేజీ ఉంటుంది. ఈ ప్యాకేజీలో వసతి, భోజన సౌకర్యాలు కూడా ఉంటాయి. ఈ ప్రత్యేక రైలులో స్లీపర్ క్లాస్ టికెట్ ధర రూ.11,475, థర్డ్ ఏసీ టికెట్ ధర రూ.18,790, సెకండ్ ఏసీ టికెట్ ధర రూ.24,215 గా నిర్ణయించారు.

# మెట్రో స్టేషన్ అడ్డాగా గలీజ్ పనులు

హైదరాబాద్‌లో మెట్రో రైలు రావటంతో అటు రవాణా సౌకర్యం మరింత మెరుగు పడటమే కాకుండా.. రకరకాల వ్యాపారాలు చేసుకునేవారికి కూడా మెట్రో స్టేషన్‌లు మంచి అడ్డాలుగా మారాయి. ఫుడ్ స్టాల్స్‌తో పాటు వివిధ రకాల స్ట్రీట్ వెండర్స్ ఉపాధి పొందుతుండగా.. దుకాణాలు, షాపింగ్ మాల్స్ కూడా మంచిగానే లబ్ధి పొందుతున్నాయి. అందులోనూ.. కూకట్‌పల్లి, కేపీహెచ్బీ మెట్రో స్టేషన్ స్టేషన్ల వద్ద రద్దీ మామూలుగా ఉండదు. దీంతో.. ఆ ఏరియాల్లో రకరకాల వ్యాపారాలు ఊపందుకుంటున్నాయి. ఈ క్రమంలోనే.. మెట్రో స్టేషన్ అడ్డాగా చేసుకుని.. చీకటి దందాలు కూడా గట్టిగానే సాగుతున్నాయి. బహిరంగంగానే వ్యభిచార దందా నిర్వహిస్తూ.. న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే.. కూకట్‌పల్లి మెట్రో స్టేషన్ దగ్గర చీకటి భాగోతం నడిపిస్తున్న.. వ్యభిచార ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. గతకొంతకాలంగా.. కూకట్ పల్లి, కేపిహెచ్బీ మెట్రో స్టేషన్ల వద్ద.. వ్యభిచార ముఠాల ఆగడాలు పెరిగిపోతున్నాయి. వచ్చిపోయే వారిని ఆపి బేరాలాడుతూ.. న్యూసెన్స్ క్రియేట్ చేయటమే కాకుండా.. వాళ్లలో వాళ్లే గొడవలు కూడా పడుతున్నారు. ఇందులో మహిళలే కాకుండా ట్రాన్స్ జెండర్లు కూడా ఉంటుండటం గమనార్హం. ఈ వ్యవహారంపై పోలీసులకు పలు ఫిర్యాదులు అందగా.. కూకట్ పల్లి సర్కిల్‌లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. మెట్రో స్టేషన్ కింద బహిరంగంగా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు స్థానిక సమాచారంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. ఈ తనిఖీల్లో.. కూకట్‌పల్లి మెట్రో స్టేషన్ కింద పలువురు మహిళలు రోజూ న్యూసెన్స్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మెట్రో స్టేషన్ దగ్గర వ్యభిచారం నిర్వహిస్తున్న 38 మందిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. కూకట్‌పల్లి పోలీసులు, ఎస్వోటీ పోలీసులు జాయింట్ ఆపరేషన్‌లో 38 మందిని పట్టుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అందులో నలుగురు ట్రాన్స్ జెండర్స్‌తో పాటు ముఠా నిర్వాహకుడు కూడా ఉన్నట్లు తెలిపారు. అయితే.. సోషల్ మీడియాలో కూకట్ పల్లి గర్ల్స్ పేరుతో ఓ అకౌంట్ క్రియేట్ చేసి.. అందులో యువకులను రెచ్చగొట్టేలా రకరకాల రీల్స్ పోస్ట్ చేస్తూ.. వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే.. కూకట్‌పల్లి గర్ల్స్ పేరుతో రీల్స్ చేస్తున్న వారిని పోలీసులు బైండోవర్ చేశారు. బైండోవర్ అంటే.. చట్ట వ్యతిరేక పనులు చేయమని బాండ్ పేపర్‌పై వారితో లిఖితపూర్వకంగా హామీ తీసుకుని సొంతపూచీకత్తుపై విడుదల చేస్తారు. కాగా.. నలుగురు ట్రాన్స్ జెండర్స్‌తో పాటు ముఠా నిర్వాహకునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణ కేబినెట్ భేటీపై సర్వత్రా ఉత్కంఠ

అక్టోబర్ 26వ తేదీన జరగబోయే తెలంగాణ మంత్రివర్గ సమావేశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 23న జరగాల్సి ఉండగా.. 26వ తేదీకి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. అయితే.. అయితే.. తెలంగాణలో కొత్త ఆర్వోఆర్ చట్టంపై ఈ మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్న కారణంగా కేబినెట్ సమావేశం తేదీని మార్చారు. ఈ క్రమంలో ఈనెల 26న సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్ భేటీలో.. ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. అందులోనూ ప్రభుత్వ ఉద్యోగులు, రైతులకు భారీ శుభవార్తలు చెప్పేందుకు సర్కార్ సిద్ధమైనట్టు సమాచారం. ఈ కేబినెట్ మీటింగ్‌లో అసెంబ్లీ సమావేశాలతో పాటు హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత కల్పించడం, కొత్త రెవెన్యూ చట్టం, మూసీ బాధితుల అంశం, వరదనష్టం, రైతు భరోసా తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు వివరాలను సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక కేబినెట్ ముగిసిన వెంటనే అసెంబ్లీ సమావేశాలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో పలు కీలక పథకాల అమలు, కొత్త పథకాలకు కావాల్సిన నిధులపై చర్చించనుంది. మరో వైపు హైడ్రా ఏర్పాటుకు కావాల్సిన నియమాలు, హైకోర్టు ఆదేశాలు, ప్రజలకు తలెత్తే ఇబ్బందుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కేబినెట్ భేటీలో చర్చించనున్నారు. దీంతో పాటుగా మూసీ ప్రక్షాళనపై కూడా చర్చలు జరపనుంది మంత్రివర్గం. తాజాగా దక్షిణ కొరియాలో మంత్రులు, అధికారులు బృందం పర్యటిస్తున్నసంగతి తెలిసిందే. ఈ పర్యనటలో వెల్లడైన అంశాలపై కూడా కేబినెట్లో చర్చించే అవకాశాలున్నాయి అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు త్వరలోనే డీఏ పెంపుపై చర్చ జరగనుంది. త్వరలోనే ఉద్యోగులకు డీఏ అందించే దిశగా ప్రభుత్వం ఇప్పటికే అడుగులు వేస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులకు ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న డీఏల్లో రెండింటిని ప్రస్తుతం అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. దీపావళి కానుక గా నవంబరు 1న అందుకోబోయే అక్టోబర్ జీతంతోనే ఈ రెండు డీఏల మొత్తాలను కూడా కలిపి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఉద్యోగ జేఏసీ కీలక కార్యాచరణ ప్రకటించిన నేపథ్యంలో కచ్చితంగా 2 పెండింగ్ డీఏలను ప్రకటించేందుకు సర్కార్ సుముఖంగా ఉందని సమాచారం. దీనిపై కేబినెట్ భేటీలో చర్చించి క్లారిటీ ఇవ్వనుంది. ఒక్కో డీఏకు ఎంత భారం పడుతుందని, రెండింటికి కలిపి అదనంగా ఎంత కేటాయించాల్సి వస్తుందనే లెక్కలను ప్రభుత్వం అంచనా వేస్తున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. 2022 జూలై నుంచి డీఏ (కరువు భత్యం)లు పెండింగ్‌లో పడ్డాయి. ఈ కేబినెట్ భేటీలో కొత్త రెవెన్యూ చట్టానికి ఆమోదముద్ర వేయనున్నారు మరోవైపు.. ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తీసుకొచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలుపనుంది. హైడ్రాకు మరిన్ని అధికారాలు కల్పిస్తూ ఆర్డినెన్స్‌లో సవరణలు చేస్తారని తెలిసింది. కొత్త ఆర్వోఆర్ చట్టంలో భాగంగా గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించనున్నారు. గ్రామ రెవెన్యూ అధికారి ఉద్యోగాల్లో వీఆర్వో, వీఆర్ఎలతో సగం పోస్టులు భర్తీ చేయాలని.. మిగతా సగం ఉద్యోగాలు కొత్త వారితో డైరెక్ట్ రిక్రూట్ మెంట్ పద్ధతిలో భర్తీ చేయాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. ఈ కొత్త పోస్టుల భర్తీకి కేబినెట్ భేటీలో ఆమోదముద్రవేయనున్నారు. హైడ్రా, కొత్త రెవెన్యూ బిల్లులను అసెంబ్లీ, కౌన్సిల్లో ప్రవేశ పెట్టి ఉభయ సభల ఆమోదం పొందాలని ప్రభుత్వం నిర్ణ యించింది. ఈ నేపథ్యంలో ఆ రెండు డ్రాఫ్ట్ బిల్లులపైనా కేబినెట్ భేటీలో చర్చిస్తారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉండటంతో.. సమావేశాల తేదీలపై కూడా నిర్ణయం తీసుకుంటారని సమాచారం. మరోవైపు.. తెలంగాణలో రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణమాఫీని ప్రభుత్వం చేపట్టింది. అయితే, రూ.2 లక్షల కంటే ఎక్కువ మొత్తంలో ఉన్న రుణాలు ఇంకా మాఫీ కాలేదు. దీంతో వారికి దశల వారీగా మాఫీ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు కేబినెట్ ఆమోదం తెలపాల్సి ఉంది. రైతుబంధు స్థానంలో రైతుభరోసాను ఆమోదించనుంది. దీనికి సంబంధించిన అమలు, పరిమితులపై జిల్లాల వారీగా అభిప్రాయాల సేకరణ చేపట్టనుంది. ప్రస్తుతం వానాకాలం పంట ముగింపు దశకు చేరుతున్న క్రమంలో వెంటనే ఈ పథకాన్ని అమలు చేయాలని రేవంత్ ప్రభుత్వంపై ఒత్తిడి వస్తోంది. ఈ మేరకు పంటలు వేసిన వారికే సాయం చేస్తామని ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. దీనిపై మంత్రివర్గం చర్చించి నిర్ణయం తీసుకోనుంది. కేంద్ర ప్రభుత్వ పంటల బీమా పథకాన్ని రాష్ట్రంలోనూ అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు పంటలు తీవ్రంగా నష్టపోయాయి. గ్రామాలు పట్టణాలు అనే తేడా లేకుండా వరద ప్రభావిత ప్రజలు ముంపుతో భారీగా నష్టపోయారు. ఇప్పటికే రూ.10 వేల కోట్లకుపైగా నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేసింది రాష్ట్ర సర్కార్. ఈ మేరకు కేంద్ర బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి జరిగిన నష్టాన్ని పరిశీలించింది. దీనిపై కేంద్రం ఉదారంగా సాయం చేయాలని మంత్రివర్గం తీర్మానం చేయనుంది. అదేవిధంగా ఇతర రాజకీయ అంశాలు, తాజా పరిణామాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది.

# లేబర్‌కు ధీమా

లేబర్‌కార్డులున్న వారి పిల్లల వివాహ కానుకగా రూ. 30 వేలు, ప్రసవం కింద రూ. 30వేలు అందిస్తారు. కార్మికుడికి ఇద్దరు కుమార్తెలుంటే ఒక్కొక్కరికి రెండు కాన్పుల వరకు వర్తిస్తుంది. సాధారణ మరణంకు రూ. 1.30 లక్షలు, ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ. 6.30 లక్షలు చెల్లిస్తారు. ప్రమాదం వల్ల అంగవైకల్యం కలిగితే దాని ఆధారంగగా పరిహారం అందజేస్తారు. లేబర్ కార్డు పొందాలనుకునే వారు కార్మికులు పనిచేసే ఫొటో, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంక్ ఖాతా బుక్, ఫోన్ నంబరు, కుటుంబ సభ్యులు, చేసే పని వివరాలకు సంబంధించిన ఫారాన్ని నింపి మీసేవలో దరఖాస్తు చేయాలి. ఆధార్‌నమోదు తర్వాత వేలిముద్ర వేయాల్సి ఉంటుంది. ఇందుకోసం నిర్వాహకుడికి రూ.110 చెల్లించాలి. దరఖాస్తు ఫారాలను జిల్లా కార్మికశాఖ కార్యాలయంలో అందజేస్తే, వాటిని పరిశీలలించి అర్హుడిగా తేలితే కార్డులు జారీ చేస్తారు. ఈ కార్డులు ఐదేళ్ల వరకు పనిచేస్తుంది. నిర్ణీత సమయంలో రెన్యూవల్ చేయించుకోవాలి ఉంటుంది. లేకుంటే సభ్యత్వం కోల్పోవాల్సి వస్తుంది. భవన నిర్మాణ రంగాల్లో పనిచేసే కార్మికులు తప్పని సరిగా లేబర్ కార్డులకకు దరఖాస్తులు చేసుకోవాలి. కార్మికునితో పాటు కుటుంబ సభ్యులకు సైతం ప్రయోజ నం చేకూరుతుంది. కొంత మంది కార్మికులు రెన్యూవల్ పట్ల నిర్లక్ష్యం చూపుతున్నట్టు మా దృష్టికి వచ్చింది, వారు ఖచ్చితంగా నిబంధనల మేరకు పత్రాలు సమర్పించి రెన్యూవల్ చేసుకోవాలి.

# సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఖన్నా

భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదముద్ర వేశారు. సంజీవ్ ఖన్నా నవంబర్ 11న సీజేఐగా ప్రమాణ స్వీకారం చేస్తారని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్ వాల్ వెల్లడించారు. ప్రస్తుత సీజేఐ డీవై చంద్రచూడ్ పదవీ కాలం నవంబర్ 10న ముగియనుంది. దీంతో జస్టిస్ ఖన్నా పేరును చంద్రచూడ్ సిఫార్సు చేయగా... రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. దీంతో వచ్చే నెల 11వ తేదీన సుప్రీంకోర్టు 51వ సీజేఐగా జస్టిస్ ఖన్నా బాధ్యతలు స్వీకరించనున్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా 2025 మే 13వ తేదీ వరకు సీజేఐగా కొనసాగుతారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన 1983లో ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. తీస్‌హజారీ జిల్లా కోర్టు, హైకోర్టు, ట్రైబ్యునళ్లలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2005లో ఢిల్లీ హైకోర్టులో అదనపు జడ్జిగా నియమితులయ్యారు. 2006లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

# వయసు నిర్ధారణకు ఆధార్ చెల్లుబాటుపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పు

న్యూఢిల్లీ: వయసు నిర్ధారణకు ఆధార్ కార్డు చెల్లుబాటు కాదని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ కీలక తీర్పునిచ్చింది. ఈ మేరకు ఓ రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి పరిహారం చెల్లింపు విషయంలో ఆధార్‌కార్డును బట్టి వయసు నిర్ధారిస్తూ పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసింది. సుప్రీంకోర్టు జడ్జిలు సంజయ్ కరోల్, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పునిచ్చింది. పిల్లల సంరక్షణ చట్టం, 2015లోని సెక్షన్ 94 ప్రకారం చనిపోయిన వ్యక్తి పుట్టిన తేదీని స్కూల్ సర్టిఫికెట్ల ఆధారంగా నిర్ణయించాలని స్పష్టం చేసింది. "డిసెంబర్ 20, 2018న ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ జారీ చేసిన మెమోరాండంను రెఫరెన్స్‌గా తీసుకొని 2023లో విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ జారీ చేసిన సర్క్యులర్ 8 ప్రకారం.. ఆధార్ కార్డ్‌ను వ్యక్తి గుర్తింపు కోసం ఉపయోగించవచ్చు. కానీ పుట్టిన తేదీకి రుజువు కాదు" అని బెంచ్ వివరించింది. స్కూల్ సర్టిఫికెట్ల ఆధారంగా చనిపోయిన వ్యక్తి వయసును నిర్ధారించాలంటూ మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ (%హీూజు%) ఇచ్చిన తీర్పును న్యాయస్థానం సమర్థించింది. కాగా 2015లో రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి చనిపోగా మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్-రోహిత్ తీర్పు ప్రకారం బాధిత కుటుంబానికి రూ.19.35 లక్షల పరిహారం మంజూరైంది. అయితే ఈ కేసు హైకోర్టుకు చేరడంతో ఆధార్ కార్డు ఆధారంగా వయసు 47 ఏళ్లుగా నిర్ధారించిన న్యాయస్థానం నష్టపరిహారాన్ని రూ.9.22 లక్షలకు కుదించింది. దీంతో మృతుడి బంధువులు సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. విచారణ చేపట్టి ఈ తీర్పునిచ్చింది. కాగా ఆధార్ ప్రకారం చనిపోయిన వ్యక్తి వయసు 47 ఏళ్లుగా ఉందని, అయితే స్కూల్ సర్టిఫికేట్ల ఆధారంగా 45 ఏళ్లు అని బంధువులు పేర్కొన్నారు. సుప్రీంకోర్ట్ తీర్పుతో బాధిత కుటుంబానికి రూ.19.35 లక్షల పరిహారం అందనుంది.

# కసిత్ భారత్ లక్ష్యం కావాలి

ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. 2021లో జిల్లాలో 73శాతంగా ఉన్న రక్తహీనతను ఈ ఏడాదికి 21శాతానికి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ విషయంలో జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా రక్తహీనతను నివారించేందుకు ఉపయోగపడుతుందన్నారు. స్వచ్ఛభారత్ అనేది కార్యక్రమం కాదని అదొక ఉద్యమమన్నారు. జిల్లాలో 475 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలు ప్రకటించడం సంతోషకరమన్నారు. స్వచ్ఛభారత్‌లో అన్నివర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లాలోని ప్రజలను దారిద్ర్యరేఖ నుంచి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులను భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో స్వయంసహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు బాగున్నాయని, భవిష్యత్ అభివృద్ధి మహిళా సాధికారితపై ఆధారపడి ఉందన్నారు. మహిళల చేతుల్లో డబ్బులు ఉన్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందన్నారు. స్వయంశక్తితో ఉపాధి కల్పించుకుని విజయాలు సాధించిన మహిళలను సమాజానికి తెలియజేయాలని, అప్పుడే ఇతరులు వారిని స్ఫూర్తి తీసుకుని అభివృద్ధి చెందుతారన్నారు. జిల్లాలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. వారికి విద్యతో పాటు చేతివృత్తులకు సంబంధించిన వస్తువుల తయారీపై అవగాహన కల్పిస్తే ఇంకా విజ్ఞానవంతులు అయ్యే అవకాశం ఉంటుందన్నారు. సమాజం అంటే సంపద కాదని, సమాజం అంటే సంస్కృతి అన్నారు. ముందుగా కలెక్టరేట్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పుష్పగుచ్ఛాలు అందించి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ బుర్రా వెంకటేశం, జాయింట్ సెక్రటరీ భవానీశంకర్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్‌పద్మావతిరెడ్డి, సూర్యాపేట, హుజూర్‌నగర్, తిరుమలగిరి మునిసిపల్ చైర్‌పర్సన్లు పెరుమాళ్ల అన్నపూర్ణ, అర్చన, అనసూర్య, కాంగ్రెస్ నాయకుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు వెంకన్నయాదవ్ పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం



కోట్ పల్లి జనం రిపోర్టర్ (అక్టోబర్ 24): ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి కోటపల్లి ఎస్సై ప్రవంతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... కోటపల్లి మండలం బార్వాద్ తండాకు చెందిన నేనావత్ చాప్లా నాయక్ తండ్రి సంగ్యా నాయక్, వయస్సు 60 ఏళ్ళు అనే వ్యక్తి తేది 17.10.2024 రోజు తన ఎడ్లను తోలుకొని పొలానికి వెళ్లి కొద్దిసేపటి తర్వాత పక్క పొలం వారికి తన ఎడ్లను చూడండి సాయంత్రం వరకు మా కూతురు వద్దకు పోయి వస్తానని చెప్పి కంకణాలపల్లి తాండ లో ఉన్న కూతురు వద్దకు వెళ్లిన వ్యక్తి సాయంత్రం, మరుసటి రోజు కూడా రాకపోయేసరికి కొడుకు నేనవత్ రవి కోటపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. తప్పిపోయిన చాప్లా నాయక్ కొడుకు రవి నాయక్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్టు కోటపల్లి ఎస్ఐ ప్రవంతి తెలిపారు.

# కెసిఆర్ కేటీఆర్ హరీష్ కవిత ప్రజాధనాన్ని లూటీ చేశారు



హసన్ పర్తి మండలం అక్టోబర్ 24 జనం రిపోర్టర్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి స్వరూప ఫోటో రైట్ అప్: సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్, స్వరూప తెలంగాణ రాష్ట్రము దశాబ్ద కాలంలో బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు కవిత వీరు తెలంగాణ రాష్ట్ర ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ స్వాహా చేసిన టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంచేసిన లక్షల కోట్ల రూపాయలకు నేడు వడ్డీలు కట్టలేని స్థితిలో ప్రభుత్వం ఉంది అని ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి స్వరూప అన్నారు. హసన్ పర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ హరీష్ రావు కేటీఆర్ గతంలో మూసి ప్రక్షాళన చేస్తామని నిధులు దుర్వినియోగం చేసి స్వాహా చేసిన గనులు అలాగే మూసి ప్రక్షాళన పేరుతో ఇచ్చుట చెప్పుకోదగ్గ టవర్ నిర్మాణం చేసి సింగపూర్ ను మరిపిస్తామని చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసి నిధులు స్వాహా చేసిన కేటీఆర్ హరీష్ రావు కెసిర్ మీరు మీ దుశ్చర్యలను ఇంకా తెలంగాణ ప్రజలు మర్చిపోలేదని విమర్శించారు. నేడు తెలంగాణ ప్రజల సంక్షేమం కొరకు పెద్దపీట వేసే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అన్నారు. మూసి నది విషపూరితమైన రసాయనాలతోని దుర్వాసనతోనే అనేక రోగాలకు నిలయముగా ఉన్న తరుణంలో దీనిని ప్రక్షాళన చేసి అభివృద్ధిలో భాగంగా చూడటానికి సుందరంగా ప్రజల జీవనానికి ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా తీర్చడంలో భాగంగానే అందరికీ ఆరోగ్యాన్ని పెంచే విధంగా ఉత్తరకొరియా, దక్షిణ కొరియా సియోల్ దేశంలో చేసినటువంటి అభివృద్ధిని చూసి ఆ విధానాన్ని మన దగ్గర అమలు చేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర రావణ శాఖ బీసీ సంక్షేమ శాఖమంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర గౌరవ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ అధికారులు, జర్నలిస్టులు వారి సూచనలు సలహాలతో సమావేశపూర్వకంగా పనులు వేగవంతం చేస్తుంటే ప్రజలను రెచ్చగొడుతూ ప్రభుత్వం చేసే పనులకు అడ్డం తలుగుతూ కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, ఎంపీ బండి సంజయ్, మరియు ఈటల రాజేందర్ ఎంపీ విరు అభివృద్ధి నిరోధక చర్యలు మానుకోవాలని సూచన చేస్తూన్నం. చట్టరీత్యా తీసుకుపోయే చర్యలకు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, పూర్తి బాధ్యత వహించాలి అని హెచ్చరిస్తున్నాం. అధికారం కోల్పోయిన నిస్పృహ నిస్సహాయత స్థితిలో ఏమి చేస్తున్నారో తెలియని స్థితిలో మీరున్నారు మీ సత్రవర్తనను మార్చుకొని ప్రజాసంక్షేమంలో భాగస్వాములు కావాలని కోరుకుంటూ మీ దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు.

# అర్హులకు ఇంటి స్థలాలు ఇవ్వండి





జనం న్యూస్, నార్పల, మేజర్ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 11-3 లేఅవుట్ లో, ఇందిరమ్మ కాలనీలో అక్రమార్కులను గుర్తించి, అర్హులకు ఇంటి స్థలాలను ఇవ్వాలని కోరుతూ సిపిఐ మండల కమిటీ కార్యదర్శి గంగాధర్ ఆధ్వర్యంలో మండల సర్వేసభ్య సమావేశంలో వినతిపత్రం అందించారు. గత మండల సర్వసభ్య సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి హాజరై అక్రమార్కులను గుర్తించి, అర్హులకు న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించడం జరిగిందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాలను స్థానిక రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అక్రమార్కులను గుర్తించి అర్హులకు ఇంటి స్థలాలను ఇవ్వాలని సిపిఐ మండల నాయకులు సాకే. గంగాధర్, చేపల రామాంజి, పెద్ద పెద్దయ్య, నారాయణప్ప, రాజు, పెద్దక్క, పెద్దిరాజు, అల్తాఫ్ కోరారు.

# పీఎం విశ్వకర్మ పథకం ద్వారా రూ. 3 లక్షలు పొందండి

చేతి వృత్తులు, సంప్రదాయ సాధనాలపై ఆధారపడిన కళాకారులకు సమగ్ర సహాయాన్ని అందించాలనే లక్ష్యంతో కేంద్రం పీఎం విశ్వకర్మ పథకాన్ని ప్రారంభించింది. దీని ద్వారా తొలి విడతలో రూ. 1 లక్ష చొప్పున కేంద్రం లోన్ అందిస్తుంది. రెండోవ విడతో రూ. 2 లక్షలు ఇస్తుంది. కమ్మరి, క్షురకులు, వడ్రంగులు, తాపీ పని, చెప్పులు కుట్టే వారు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. **pmvishwakarma.gov.in** పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

## మాజీ ఎమ్మెల్యే వైఖరి మార్చుకోకపోతే ధీటుగా బదులిస్తాం

**– సీఎంతో పోల్చితే మాజీ ఎమ్మెల్యే స్థాయి ఎంత**

**– బీఆర్ఎస్ హయాంలో గత పదేళ్ళలో లిఫ్ట్ లకు 13 సార్లు కరెంట్ బిల్లులు**

**– గత 18 ఏళ్లలో తాజాగా 9 నెలల అభివృద్ధిపై మీడియా సాక్షిగా చర్చకు సిద్ధం**

**– మక్తల్ నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన ధ్యేయం**

**– మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**

అమరచింత మక్తల్ వనపర్తి జిల్లా అక్టోబర్ 24 జనం రిపోర్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తాజాగా జరిగిన నిరసన కార్యక్రమంలో వాడు అని సంబోధించడం ఎంతవరకు సమంజసమని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రశ్నించారు. గురువారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టే క్రమంలో నిరసన చేయడాన్ని ఎవరూ తప్పు పట్టరని అయితే ఒక ముఖ్యమంత్రి మాజీ ముఖ్యమంత్రి పై పరస్పర విమర్శలు చేసుకుంటే వారి స్థాయికి సరిపోతుందని అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే వాడు అని సంబోధించడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు. కౌంటర్ ఇవ్వరాదని అనుకున్నానని అయితే నియోజవర్గ ప్రజల మనోభావాలను కించపరుచుకున్నట్లు అవుతుందని కౌంటర్ ఇవ్వాల్సి వస్తుందన్నారు. గత 18 ఏళు ్లగా ఇదే వైఖరితో ఉన్నారని, ప్రజలూ భరించారని , ఇప్పటికీ వైఖరి మార్చుకోకపోతే నియోజకవర్గానికి చాలా నష్టం కలుగుతుందన్నారు. గత 18 ఏళ్లుగా ప్రశ్నించే తత్వం లేకనే మక్తల్ నియోజకవర్గం అభివృద్ధిలో కుంటుబడిపోయిందని, ఇప్పటికీ మక్తల్ రాష్ట్ర స్థాయిలో ఎక్కడ ఉందో ప్రశ్నించుకోవాలని, ఇప్పటికైనా ప్రశ్నించే తత్వం వచ్చినందుకు సంతోషమని అన్నారు. తాను అసెంబ్లీలో సైతం కేటీఆర్, హరీష్ రావు లను ఉద్దేశించి అసెంబ్లీ భాషలోనే సద్విమర్శలు చేశానని ఇప్పటికీ మాజీ ఎమ్మెల్యే కనిపిస్తే రామన్న నమస్కారమని అంటానని అన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే ఇకనుంచి మీరు ఏ విధంగా మాట్లాడతారో తాము అదే స్థాయిలో తిప్పికొడతామని హెచ్చరించారు. అభివృద్ధి కోసం ఎక్కడికైనా వస్తానని, కలిసి పని చేసేందుకు సైతం సిద్ధమని అన్నారు. డిగ్రీ కాలేజీ తాను తెచ్చానని అంటున్నారని అయితే ఆయన హయాంలో తరగతులు ఎందుకు ప్రారంభం కాలేదని ప్రశ్నించారు. కోర్టు సైతం ఇప్పటికీ ఎందుకు ప్రారంభం కాలేదో మాజీ ఎమ్మెల్యే చెప్పాలని సూటిగా అడిగారు. గత 18 ఏళ్లలో మీ హయాంలో ఏం అభివృద్ధి జరిగిందో, తాజాగా మా తొమ్మిది నెలల కాలంలో ఏం అభివృద్ధి పనులు చేసామో మీడియా సాక్షిగా చర్చకు సిద్ధమని, ఎక్కడికి రమ్మన్నా వచ్చేందుకు తాను రెడీ అని అన్నారు. తాజాగా మాజీ ఎమ్మెల్యే ఓ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ లిఫ్ట్ లకు కరెంట్ బిల్లులను ఇస్తూ రైతులను ఇబ్బందులు పెడుతున్నారని అపవాదు చేశారని... అయితే టీఎస్ ఐడీసీ ఆధ్వర్యంలో లిఫ్టులకు కరెంటు బిల్లులు రావడం అనేది ఒక ప్రక్రియ అని గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సైతం గత పది ఏళ్లలో 13 సార్లు లిఫ్ట్ లకు కరెంట్ బిల్లులు వచ్చాయని, అయితే రైతులు ఎప్పుడూ లిఫ్ట్ కరెంటు బిల్లులు చెల్లించరని తాజాగా సైతం రైతులు ఎవరు కరెంటు బిల్లులు చెల్లించరని అన్నారు. చిన్న విషయాన్ని పట్టుకొని భూతద్దంలో చూపుతూ రైతులను అయోమయంలో గురి చేస్తున్నారని ఇలాంటి చిల్లర చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. పసుపుల వద్ద ఓ ఎంపీ ఇచ్చిన కోటి రూపాయల నిధులను గత మూడున్నర ఏళ్లుగా తొక్కి పెట్టారని తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత స్వయంగా ఎంపీ ని కలిసి కోటి నిధులతో పాటు అదనంగా నిధులు ఇవ్వాలని కోరి, ఆ పనులను ప్రారంభించుకున్న సంగతి గుర్తు చేశారు . తాజాగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ సైతం గొల్లపల్లి శివారులో 126 సర్వే నంబర్లు 20 ఎకరాలను గుర్తించి కలెక్టర్ సమక్షంలో భూమిని కేటాయించామని అన్నారు. 150 పడకల ఆసుపత్రి పనులు సైతం త్వరలో ప్రారంభిస్తున్నామని చెప్పారు. కృష్ణ మండల కేంద్రానికి పీహెచ్ సీ భవనం కేటాయించి మూడేళ్లయినా పనులు ప్రారంభించలేదని.. తాము ఇటీవలే ఆ ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. తనకు ఇటీవలే డాక్టరేట్ వచ్చిన సంగతి గుర్తుచేస్తూ.. గత 30 ఏళ్లుగా చేసిన సేవలను గుర్తించి 75 మందిని ఎంపిక చేసి అందులోంచి తనకు డాక్టరేట్ ఇచ్చారని దానిని సైతం రాద్ధాంతం చేసేందుకు ప్రయత్నించారన్నారు. పదవిలో ఉన్నా లేకున్నా సేవ చేస్తానని, ఎమ్మెల్యే పదవి ప్రజలు ఇచ్చిన భిక్ష అని, వారికి సేవ చేసేందుకే తాను ఉన్నానని, ప్రజల అవసరాల కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మక్తల్ మండల అధ్యక్షులు రవికుమార్ నేతలు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, ఆనంద్ గౌడ్, బోయ రవికుమార్ ,శివరాం రెడ్డి ,అశోక్ గౌడ్ ,శంకర్ లింగం ,సుదర్శన్ గౌడ్, నరసింహారెడ్డి , పల్లె సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# అప్పలరాజుగూడెం గ్రామంలో 14 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్



జనం రిపోర్టర్ టి నరసాపురం ఏలూరు జిల్లా టి .నరసాపురం మండలం అప్పలరాజుగూడెం గ్రామం లో పేకాటరాయుళ్ల అరెస్ట్ ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ పోలవరం డిఎస్పి %వీ%. వేంకటేశ్వరావు యొక్క ఆదేశాలపై జీలుగుమిల్లి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు యొక్క ఆధ్వర్యంలో నరసాపురం ఎస్సై %వీ% జయబాబు ఆధ్వర్యంలో రాబడిన సమాచారం మేరకు ఎస్ఐ మరియు సిబ్బంది 23.10.2024 వ తేదీన సాయంత్రం 04.00 గంటల సమయంలో టి.నర్సాపురం మండలం, అప్పలరాజుగూడెం గ్రామ శివారులో పేకాట నిర్వహిసున్నారని సమాచారం పై పేకాట శిబిరంపై %వా×% తన సిబ్బందితో కలసి రైడ్ చేసే 14 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 1,79,500/- రూపాయల నగదును, 4 మోటర్ సైకిల్ లను , 2 కార్లను మరియు 52 పేకముక్కలను స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేయడమైనది.

## రోడ్డు ప్రమాదంలో రైతన్నల మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఆలూరు సాంబ శివారెడ్డి



జనం న్యూస్ నార్పల, రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రైతన్నలు మృతి చెందడం పట్ల అనంతపురం వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శింగనమల మండలం సోదనపల్లి గ్రామానికి చెందిన అట్టె రమణ(50), పేట నాగేశ్వర్ రెడ్డి (53) బైక్ పై వెళ్తున్న సమయంలో పోతురాజు కాల్వ వద్ద ఇసుక టిప్పర్ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతిచెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న అనంతపురం వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీలో ఉన్న మృతి దేహాలను పరిశీలించారు. మృతికి గల కారణాలని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.

# విద్యార్థులకు టైక్వాండో పోటీల్లో పతాకాల ప్రభంజనం

వేటపాలెం అక్టోబర్ 24 ( జనం రీపోటర్ ): సెంటెన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాల విద్యార్థులు ఇటీవల జెఎన్టియుకె యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన టైక్వాండో పోటీల్లో పతకాల ప్రభంజనం ను సృష్టించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు గురువారం ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ జేఎన్టీయూ కాకినాడ అక్టోబర్ 22న తమ సెంటెన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో యూనివర్సిటీ స్థాయి ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ కం సెలక్షన్ ట్రైల్స్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాల నుంచి 50 మందికి పైగా విద్యార్థులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. వీరిలో సెయింట్ ఆన్స్ విద్యార్థులు 6 గురికి స్వర్ణ పతకాలు, ఒక వెండి పతకం సాధించారన్నారు. అనంతరం కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమెన్ క్యాటగిరి లో 53 కిలోల విభాగంలో సెయింట్ ఆన్స్ విద్యార్థి పి శ్రీలేఖ బంగారు పతకం సాధించగా జేఎన్టీయూకే విద్యార్థి పద్మప్రియ రెండో స్థానంలో నిలిచింది. 46 కేజీల విభాగంలో రైస్ కళాశాల విద్యార్థి శ్యామలి బంగారు, జెఎన్టియుకె విద్యార్థులు శ్రీ సత్య రెండవ స్థానంలో, ఈశ్వరి, పావని మూడో స్థానంలో నిలిచారు. 49 కేజీల విభాగంలో చైతన్య కళాశాల విద్యార్థి కే దేవకి బంగారు పతకాన్ని సాధించగా ఎం వి ఆర్ కళాశాల విద్యార్థిని హరి చైతన్య రెండవ స్థానంలో నిలిచింది. 57 కిలోల విభాగంలో సెంటెన్స్ విద్యార్థి పి బాలురేఖ బంగారు పతకాన్ని సాధించగా జెఎన్టియుకె విద్యార్థి నాగలక్ష్మి రెండో స్థానంలో నిలిచింది. 73 కేజీల విభాగంలో వి వినీత, 62 కేజీల విభాగంలో వి పవిత్ర బంగారు పతకాలు సాధించారు. పురుషుల క్యాటగిరిలో 54 కేజీల విభాగంలో సెయింట్ ఆన్స్ విద్యార్థి వి మణిదీప్ బంగారు పతకాన్ని సాధించగా, రెండవ స్థానంలో ఎస్ జె డి మ్యాస్సిలి, మూడో స్థానంలో వి ఆర్ సిద్ధార్థ విద్యార్థి రోహిత్, జెఎన్టియుకె జి తేజ నిలిచారన్నారు. 58 కేజీల విభాగంలో మలినేని కళాశాల షాహిద్ బంగారు పథకాన్ని, 63 కేజీల విభాగంలో సెయింట్ ఆన్స్ విద్యార్థి పి నాగ శ్రీహరి బంగారు పథకాన్ని ఆదిత్య కళాశాల టీ పవన్ కుమార్ రెండో స్థానంలో నిలిచారు. 67 కేజీల విభాగంలో సెయింట్ ఆన్స్ విద్యార్థి డి యజ్ఞ బంగారు బతకాన్ని సాధించగా ఎస్ ఆర్ జి ఈ సి విద్యార్థి డి మోక్షజ్ఞ సాయి రెండవ స్థానంలో నిలిచారు. 74 కేజీల విభాగంలో జేఎన్టీయూకే విద్యార్థి ఏస్ శంకర్ రావు బంగారు పథకాన్ని సాధించగా ఆర్కే కళాశాల విద్యార్థి ఎన్ సూర్య గణేష్ రెండవ స్థానంలో నిలిచారు. 80 కేజీల విభాగంలో లెనోవా కళాశాల విద్యార్థి చరణ్ బంగారు పతకం సాధించగా నిమ్రా కళాశాల విద్యార్థి షేక్ మసూద్ రెండో స్థానంలో నిలిచాడు. 87 కేజీల విభాగంలో సెయింట్ ఆన్స్ విద్యార్థి షేక్ షాహిద్ బంగారు పతకం సాధించగా బీబీసీ కళాశాల విద్యార్థి దుర్గా అభినయ్ రెండో స్థానంలో నిలిచాడని తెలిపారు. పతకాలు సాధించిన సెంటెన్స్ విద్యార్థులకు కళాశాల యాజమాన్యం ప్రిన్సిపల్ వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేత్ర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలిపారు.



# ప్రజా ప్రతినిధులు మిక్చర్ తినడానికి సమావేశాలకు వస్తున్నారనుకున్నారా...?

**- ఎంపీటీసీ సభ్యులు శంకర్ యాదవ్.**

**-అవినీతికి పాల్పడను.. ఎవరికి భయపడను.**

**- అంటూ సమావేశం నుండి అర్ధాంతరంగా వెళ్లిన తాసిల్దార్ అరుణకుమారి.**



జనం న్యూస్, నార్పల: వైయస్సార్సీపి పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులను కొందరు అధికారులు పట్టించుకోవడంలేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎంపీపీ నాగేశ్వరరావు అధికారుల తీరు సరిగా లేదని మండల సర్వసభ్య సమావేశం లో ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో అధికారులు ఎవరిని ఇబ్బంది పెట్టలేదని, ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయని ప్రజాప్రతినిధులకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని ఎంపీపీ నాగేశ్వరరావు ఉద్బోధించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం అధికారులకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు వాడివేడిగా సాగింది. మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు శంకర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులు సర్వే సమావేశాలకు మిక్చర్ తినడానికో, టీ బిస్కెట్ తినడానికో రావడంలేదని అధికారుల తీరుపై మండిపడ్డారు. ప్రజా ప్రతినిధులు అడిగే ప్రశ్నలకు గానీ, సమస్యలకు గానీ అధికారులు పరిష్కారం చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వేసభ్య సమావేశాలు వాయిదా సమావేశాలుగా మారాయని ఆరోపించారు. ప్రభుత్వ లేఅవుట్ లలో జరిగిన అక్రమాలను అధికారులు పట్టించుకోవడంలేదని ఈ సందర్భంగా తెలిపారు. గోకులం షెడ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని అధికారులను కోరారు. అధికారులు ప్రజాప్రతినిధుల సమస్యల్ని పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని ఎంపీటీసీ సభ్యులు శంకర్ యాదవ్ పేర్కొన్నారు. మండల సర్వసభ్య సమావేశానికి ఆలస్యంగా వచ్చిన మండల తహసిల్దార్ అరుణకుమారి సమావేశం మధ్యలోనే అర్ధాంతరంగా వెళ్లిపోయారు. సిపిఐ నాయకులు అర్హులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ ఇచ్చిన వినతి పత్రాన్ని సమావేశంలోనే తాసిల్దార్ వదలి వెళ్ళిపోయారు. సిపిఐ నాయకులతో ఈ సందర్భంగా తాను అవినీతికి పాల్పడలేదని, ఎవరికి భయపడేది లేదని అన్నారు. ఇంటి స్థలాల సమస్యలే కాదని, తనకు ప్రతిరోజు వంద ప్రజా సమస్యలు వస్తూ ఉంటాయని తెలిపారు. అనంతరం సమావేశం నుండి తహసిల్దార్ అరుణకుమారి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా సిద్ధరాచర్ల సర్పంచ్ సాకే. రామాంజనేయులు మాట్లాడుతూ.. గత సర్వసభ్య సమావేశంలో తమ పంచాయతీలో నెలకొన్న రెవెన్యూ సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తేవడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు ఆ సమస్యల్ని రెవెన్యూ అధికారులు పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమస్యల్ని పరిష్కరించమని తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వాలని ఉన్నప్పుడు తాసిల్దార్ సమావేశం నుంచి వెళ్లిపోవడం తనకు బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆఫ్ట్రాల్ సర్పంచ్ అని తాసిల్దార్ లెక్కచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల కోసం సర్పంచులు పనిచేస్తారని, అధికారుల తీరు సరికాదని సిద్ధారాచర్ల సర్పంచ్ సాకే. రామాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏవో చిన్న వీరస్వామి మాట్లాడుతూ.. మండలంలో తక్కువ వర్షపాతం నమోదయిందని, మండలాన్ని కరువు మండలంగా నివేదిక ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. పశు వైద్య వైద్యులు గోవిందరాజులు మాట్లాడుతూ.. గోకులం షెడ్లకు దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిశీలన జరుగుతోందని తెలిపారు. సమావేశంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు వేదాంతం నాగరత్నమ్మ, ఎంపీడీవో గంగావతి, ఎంఈఓ కిష్టయ్య, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ మహేంద్ర నాథ్, హౌసింగ్ ఏఈ సంపత్ కుమార్, గ్రామీణ నీటి సరఫరా ఏఈ జనార్ధన్, ఎంపీటీసీ సభ్యులు కాటమయ్య, ఎంపీటీసీ సభ్యులు పద్మాకర్ రెడ్డి, సర్పంచ్ సుప్రియ, ఎంపీటీసీ సభ్యులు రాజారెడ్డి, గూగూడు సర్పంచ్ కుంచపు శివయ్య రమణకుమారి, గుంజేపల్లి సర్పంచ్ రాంభూపాల్ రెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్యామల, పప్పూరు సర్పంచ్ సంజమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మధుమాలిని, సునాలిని, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కన్నాయిగూడెం మండలం లోకాంగ్రెస్ నాయకులే ప్రభుత్వఅధికారులా



డా జాడి రామరాజునేత న్యూస్ ఏటూరునాగారం ఏటూరునాగారం మండల కేంద్రంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లో ప్రభుత్వ అధికారులు ఉన్నారా లేక కాంగ్రెస్ పార్టీ నాయకులే ప్రభుత్వ అధికార్ల ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల ప్రజలకు పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు మహిళ శిసు సంక్షేమ శాఖ మంత్రి చెప్పాలని అన్నారు అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర మొత్తం లో ప్రభుత్వ ఇచ్చే సీఎం రిలీఫ్ ఫౌండ్ ప్రభుత్వ అధికారులు ఇస్తారు కానీ కన్నాయిగూడెం మండలం లో తహసీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయకులు మంత్రి అనూషర్లుసీఎం రిలీప్ ఫౌండ్ చెక్కులు ఇవ్వడం ఏమిటో జిల్లా సంబంధిత అధికారులు చెప్పాలని అన్నారు అదేవిదంగా ఇప్పటికైనా ప్రభుత్వ అధికార్ల లేక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలో కన్నాయిగూడెం తహసీల్దార్ కార్యాలయం ముందు చెక్ లు ఇస్తుంటే ప్రభుత్వ అధికారులు కన్నాయిగూడెం మండలంలో ఉన్నట్టా లేనట్లో ప్రభుత్వ అధికారులు మరియు పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి చెప్పాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

## పశువుల వైద్య శిబిరం నిర్వహించిన క్రిభకో సంస్థ



చొప్పదండి,జనం రిపోర్టర్,అక్టోబర్ 24 క్రిభకో ఎరువుల కంపనీ ఆధ్వర్యం లో చాకుంట గ్రామంలో పశువుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఫ్యాక్స్ సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ....వ్యాపార లాభాలే కాకుండా సామాజిక సేవలో భాగంగా క్రిభకో సంస్థ వారు రైతుల సౌకర్యార్థం గురువారం రోజున చాకుంట గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషమని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు.క్రిభ్ కో స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ రామకృష్ణయ్య మాట్లాడుతూ.... రైతులు అధిక మోతాదులో ఎరువులు తెలిసీ తెలియక వాడకం ద్వారా భూమి లోని సారం దెబ్బతింటుందని,రైతులు కచ్చితంగా తమ పొలాల్లోని మట్టి నమూనాలు సేకరించి చొప్పదండి సహకార సంఘంలో అందజేస్తే మట్టి పరీక్షలు కంపెనీ వారి ద్వారా నిర్వహించి వాటి రిజల్ట్ అందజేస్తామని తద్వారా భూమిలో ఏవైతే లోపాలు ఉన్నాయో వాటికి తగ్గ ఎరువులు వాడి అధిక లాభాలు పొందాలని సూచించారు.పశు వైద్యాధికారి శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు ఇలాంటి క్యాంపులను సద్వినియోగం చేసుకొని ఏడాదికి రెండుసార్లు పశువులకు అవసరమగు టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రిబ్కో జిల్లా మేనేజర్ ప్రేమ్ తేజ్ నాయుడు, సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి డైరెక్టర్ లంబు రాజిరెడ్డి,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లిలో మృతుల కుటుంబాలకు పరామర్శ

**- పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్.**



జూలపల్లి, అక్టోబర్ 24, జనం, రిపోర్టర్ జూలపల్లి మండల కేంద్రానికి చెందిన నెరువట్ల దుర్గప్రసాద్ మరియు ఏదుల్ల కనకయ్య సతీమణి గ్రేయేషు విక్టోరియా ఇటీవలే అనారోగ్య కారణాలచేత మరణించిగా విషయం తెలుసుకున్న పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి తదనంతరం రఘువీర్ సింగ్ మాట్లాడుతూ కీర్తిశేషులు నెరువట్ల దుర్గాప్రసాద్ పిల్లలకు విద్యను అభ్యసించడానికి కావలసిన సహాయ సహకారాలు అందించి, వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంజర్ల వెంకటయ్య, బండి రాజిరెడ్డి మల్లెత్తుల కనకయ్య, తాజోద్దీన్, మేర శ్రీనివాస్, పొలగాని సతీష్, మల్లెత్తుల నర్సయ్య, సిలువేరు మహేష్, ఎండి అశ్కు, అబ్బుమియా, ఆసిఫ్ ఎస్సీ కుల సంఘం పెద్దలు నెరువట్ల సాగర్, నెరువట్ల కిష్టయ్య, మోదుంపల్లి భూమయ్య, నెరువట్ల మహేందర్, మానుమండ్ల శ్రీనివాస్, నెరువట్ల ఆనంద్, నెరువట్ల రవి, నెరువట్ల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మిట్ట నందిమల్ల ప్రజల సమిష్టి కృషితోనే సీసీ కెమెరాల ఏర్పాటు



అమరచింత వనపర్తి జిల్లా అక్టోబర్ 24 జనం రిపోర్టర్ మిట్ట నందిమల్ల గ్రామ ప్రజల సమిష్టి కృషి తోనే గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటు సాధ్యమైందని అమరచింత ఎస్సై సురేష్ అన్నారు. గ్రామంలోని ప్రజలు సమిష్టిగా రెండు లక్షల 30 వేల నగదును పోగు చేసి గ్రామంలో 16 సీసీ కెమెరాల ఏర్పాటును సహకరించాలని ఎస్ఐ అన్నారు. గురువారం గ్రామంలో ఎస్సై మాజీ సర్పంచ్ సర్వారెడ్డి గ్రామ పెద్దలతో కలిసి కెమెరాలు ఏ ఏ ప్రాంతాల్లో పెట్టాలో పరిశీలించారు. అనంతరం ఎస్సై సురేష్ మాట్లాడుతూ గ్రామాలలో నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు గ్రామంలో ఓ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అనంతరం గ్రామస్తులంత మందికి వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు కెమెరాల ఏర్పాటుకు సహకరించి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎస్సై అన్నారు. మాజీ సర్పంచ్ సర్వారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో దొంగతనాలు మరియు ఇతర హత్యలు పోకిరిల ఆగడాలు, ఎలాంటి నేరాలు అయినా సీసీ కెమెరాలు ఉండడం వల్ల ఆ గ్రామం కెమెరా నిగాలలో సురక్షితంగా ఉంటుందని ఇందుకు ఎస్సై తమ గ్రామంలో ఉన్న అందరిని ప్రోత్సహించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నందుకు సహకరించాలని ఆయనకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పై వినతిపత్రం అందజేసిన డీజేఎఫ్ జిల్లా కమిటీ....

**- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్....**



రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం: అక్టోబర్ 24.అక్రిడేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజెఎఫ్) పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు తప్పకుండా ఇండ్ల స్థలాలను అందజేస్తానని, ఒకవేళ ఎవరికైనా రానిపక్షంలో ప్రత్యేక కోటాలో ఒక సంవత్సరం స్థలాన్ని, ఇంకో సంవత్సరం అందుకు కావలసిన ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి కుమార్, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు పోలు దాసరి రజిత, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మాతంగి శివరాజ్, జాయింట్ సెక్రెటరీ మహంకాళి సంపత్,జిల్లా కార్యదర్శి పోతుల జాన్, సమన్వయ కమిటీ చైర్మన్ తాండ శ్రీనివాస్, రామగుండం మండల అధ్యక్షుడు మామిడి స్వామి, ప్రచార కార్యదర్శి కన్నం అవినాష్, రామగుండం మండల ప్రధాన కార్యదర్శి జెషు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల పురపాలక మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి సుడిగాలి పర్యటన

జనం రిపోర్టర్ - బాపట్ల :- నందమూరి తారక రామారావు కూరగాయల మార్కెట్ వద్ద గల రైతు బజారును మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఈరోజు ఉదయం పరిశీలించారు. అమ్మకం దారులను సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొనుగోలుదారులతో మాట్లాడుతూ రైతు బజార్ ఏర్పాటు పట్ల అభిప్రాయలు అడిగి తెలుసుకున్నారు,రైతు బజార్ ను ఏర్పాటు చేసినందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందని,తాజా కూరగాయలను స్వయంగా రైతులు వద్దనుండే కొనుగోలు చేయగలుగుతున్నామని వారు హర్షం వ్యక్తం చేశారు.ఇన్ని సంవత్సరాలకు పట్టణ ప్రజలకు రైతు బజార్ ను అందుబాటులోకి తీసుకువచ్చిన శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కి వారు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పలు వార్డులలో పర్యటించి పారిశుధ్యం, త్రాగునీరు సరఫరా గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గురించి వారి వెంట రెవిన్యూ ఆఫీసర్ శ్రీ.షేక్ జబ్బార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీ.శివరామకృష్ణ గారు, శ్రీ.షేక్ ఇమామ్ , శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు సిబ్బంది పాల్గొన్నారు బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటించారు.22వ వార్డుబ్యాంకర్స్ కాలనీ నందు కొంతకాలంగా ఉపయోగంలో లేని మునిసిపల్ పార్కును పరిశీలించి ,పార్కు సుందరీకరణకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసి సాధ్యమైనంత త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు.విజయలక్ష్మి పురం రామ కృష్ణ సేవా సమాజం వద్ద రోడ్డు పల్లముగా ఉండి నీరు నిలబడే ప్రాంతాన్నిఆయన పరిశీలించారు.అనంతరం11 వ వార్డు దేవుని మాన్యం నందు పర్యటించి త్రాగు నీటి సరఫరా గురించి ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు త్రాగునీటి సరఫరా సమయం తక్కువగా ఉన్నదని ప్రజలు ఆయనకు తెలుపగా ప్రస్తుతం సరఫరా అవుతున్న సమయంకంటే మరొక గంట అదనముగా నీటి సరఫరా చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్.కరుణా ,ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు. బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 2,3,4,6 వ సచివాలయములను మునిసిపల్ కమిషనర్ శ్రీ.జి.రఘునాథ రెడ్డి గారు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇంటి పన్నులు,ఖాళీ స్థలం పన్నులు నీటి చార్జీల వసూళ్ల వివరాలు కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు,వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. వసూళ్ల విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని ఆయన సిబ్బందికి ఆదేశించారు రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు చేసారు.అనంతరం 4 వ సచివాలయము నందు ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆధార్ క్యాంపెయిన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆధార్ లేని ప్రతి ఒక్కరు కూడా ఈ ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా ఆధార్ పొందగలరని ఆయన అన్నారు బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఆరోగ్య కేంద్రాల నందు ప్రజలకు అందిస్తున్న సేవలు,అవసరమైన సౌకర్యాల గురించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రమునకు వచ్చు రోగులకు సకాలంలో అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ సమావేశము నందు పట్టణంలోని ఆరోగ్య కేంద్రాల వైద్యులు పాల్గొన్నారు.



## భక్తులకు దీక్ష వస్త్రాలు, దీక్షమాలలను ఉచితంగా అందజేసిన కృష్ణ బాబు



కాకినాడ జిల్లా,జగ్గంపేట , జనం రిపోర్టర్,అక్టోబర్24:: జగ్గంపేట మండలం జగ్గంపేట చెరువు గట్టు పైన అమ్మ వారి ఆలయం మర్రి మొక్క వీది లో గురువారం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఈవో రామచంద్ర మోహన్,చైర్మన్ ఐవి రోహిత్ ఆదేశాల మేరకు జగ్గంపేట చుట్టుపక్కల జగ్గంపేట .మల్లిసాల, ఇర్రిపాక. కాట్రావులపల్లి లో భక్తులకి.ఉచితంగా దీక్ష వస్త్రాలు, పూజా పుస్తకాలు, స్వామివారిమాల, స్వామివారి ఫోటోఅందజేశారు . ఈ సందర్భంగా సత్య దీక్ష ప్రచారకర్త కృష్ణ బాబు మాట్లాడుతూ 2002 నుండి సత్యదీక్ష.కి శ్రీకారం చుట్టి గ్రామ గ్రామాలు అప్పటి నుండి ప్రచారం చేయడం జరుగుతుందని సత్యదీక్ష జీవితంలో ఒక్కసారైనా ధరించాలి అని సత్యనారాయణ స్వామి వారి ఆశీస్సులు కలుగుతాయని ఈనెల 27.10.24. ఆదివారం నుండి.27 రోజులు దీక్ష ప్రారంభం అవుతుందని అన్నారు .ఈ కార్యక్రమం లో భాగంగా పత్తిగుళ్ళ దుర్గాప్రసాద్, తొట్టిపూడి నాగేశ్వరావు, జగతా రాధాకృష్ణ, సిరికి వీర వెంకటమణికంఠ, హరి నాగేశ్వరరావు,నెల్లి త్రిమూర్తులు, తనిపిరెడ్డి తాతారావు, అంగజాల సుబ్బలక్ష్మి .ఎం కుమారి, మాచవరపు వీరభద్రరావు అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొనడం జరిగిందండి

## నిరంకుశ కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెబుదాం

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**



అమరచింత అక్టోబర్ 24 జనం రిపోర్టర్ నారాయణపేట నియోజకవర్గం ధన్వాడ, మండలంలోని పాత తండా, మందిపల్లి నారాయణపేట మండలంలోని లింగంపల్లి,పిల్లిగుండ్ల తండాలో గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి జిల్లా కన్వీనర్ పర్యటించి బీజేపీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం ధన్వాడ మండలకేంద్రంలోని మండల సభ్యత్వ కన్వీనర్ శ్రీ సుంకు ఉమేష్ గారి ఇంటి ఆవరణలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీల పైన, హామీలపైనా దృష్టి పెట్టకుండా నిరంకుశ పాలన చేస్తోందని,పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా, పత్తి రైతుల గోస పట్టించుకోకుండా, ముందుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీకి త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల రూపంలో గట్టి గుణపాఠం చెబుతారని,కేంద్ర ప్రభుత్వ సహకారంతో నడుస్తున్న అన్ని కేంద్రాలలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఫోటో వుండే విదంగా చూసుకోవాలని ఆయా సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ధన్వాడ మండల సబ్యత్వ కన్వీనర్ శ్రీ సుంకు ఉమేష్, బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ రాంచంద్రయ్య , జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కె. మల్లయ్య,భూత్ అధ్యక్షుడు శ్రీ గోపి , ఎస్సీ మోర్చా నాయకుడు శ్రీ చింతన్ నర్సిములు బాలచందర్ గారు,నారాయణపేట మండల కో కన్వీనర్ భీంసేన్ రావు ,లోక్య నాయక్ ,నాగిరెడ్డి ,వెంకట్ రెడ్డి ,రమేష్ ,రాము, నారాయణ, రాఘవేందర్, దామోదర్ రెడ్డి, రాందాస్ నాయక్, విజయ్ చౌవాన్ తది తరులు పాల్గొన్నారు.

చొప్పదండి,జనం రిపోర్టర్,అక్టోబర్ 24 చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామము లో ఆయిల్ పామ్ సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి సి ఎచ్ రోహిత్ మాట్లాడుతూ...ఆయిల్ పామ్ సాగు వల్ల రెండిత ఆదాయం రావడం జరుగుతుందని,వరి పంట తప్ప అన్ని అంతర పంటలు సాగు వేసుకోవచ్చని అన్నారు. ఎరువులు పురుగుల మందులు తక్కువ వాడడం జరుగుతుంది. దీని వలన రైతు కు మంచి ఆదాయం రావడం జరువుతుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చొప్పడండి వి.వంశీ కృష్ణ ,ఇప్ప శ్రీనివాసరెడ్డి ,లోహియా కంపెనీ ప్రతినిధి భరత్,ఫీల్డ్ ఆఫీసర్ వి.వంశీ కృష్ణ, రైతులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎన్నికలలో పటిష్ట ప్రణాళికతో పని చేయాలి

**– పట్టభద్రులను స్వయంగా కలిసి నవంబర్ 6వ తేదీ లోపు ఓటు నమోదు చేయించాలి**



చొప్పదండి,జనం రిపోర్టర్,అక్టోబర్ 24 ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పట్టభద్రులను స్వయంగా కలిసి ప్రజా ప్రభుత్వ పథకాలను, సిద్ధాంతాలను వివరించడంతో పాటు వారిని ఓటరు నమోదుగా చేయుట ప్రక్రియను వేగవంతం చేయాలని ఇప్ప శ్రీనివాస్ రెడ్డి కోరారు. మార్చి నెలలో జరగబోవు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పట్టభద్రులను స్వయంగా కలిసి ప్రజా ప్రభుత్వ పథకాలను, సిద్ధాంతాలను వివరించడంతో పాటు వారిని ఓటరు నమోదుగా చేయుట ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఓటరు నమోదుకు నవంబర్ 6వ తేదీ వరకు గడువు ఉన్నందున అందరినీ సమన్వయం చేసుకుంటూ మండలంలో అత్యధికంగా ఓటర్లను నమోదు చేయడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థికి మద్దతు తెలపడంతో పాటు గెలుపు కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు,మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, పెరుమళ్ళ గంగయ్య, గుర్రం రాజేందర్ రెడ్డి,గుర్రం రమేష్ మండల కాంగ్రెస్ నేతలు, పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అమరులైన పోలీసుల జీవితాలు వెల్లకట్టలేనివి

**– అమరులైన పోలీసులను ఆదర్శంగా తీసుకోవాలి**

**– చొప్పదండి ఎస్ఐ గొల్లపల్లి అనూష**



చొప్పదండి,జనం రిపోర్టర్ ప్రాణాలను పణంగా పెట్టి...తమ కర్తవ్యాన్ని విధులలో సక్రమంగా నిర్వర్తించి అమరులైన పోలీసుల జీవితాలను యువ పోలీసులు ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని ఎస్ ఐ జి.అనూష అన్నారు. సోమవారం రోజున పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా చొప్పదండి పోలీస్ స్టేషన్ నందు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 34 యూనిట్ల రక్తాన్ని సేకరించి గవర్నమెంట్ సివిల్ హాస్పిటల్ కరీంనగర్ వారికి అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై అనుష మాట్లాడుతూ....పోలీసులు తమ విధి నిర్వహణలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొని విధులు నిర్వహిస్తుంటారు. ధర్మాన్ని, సత్యాన్ని, న్యాయాన్ని కాపాడుతూ ధైర్యంగా శత్రువులను తిప్పి కొడతారు. తమ విధులలో భాగంగా రాత్రంతా మేల్కొని శాంతిభద్రతలను పరిరక్షిస్తారు. ఎండ, చలి, వాన, రాత్రి పగలు అనే తేడా లేకుండా ప్రజల కోసం నిరంతరం కాపలా ఉంటారు. ఈ క్రమంలో అనేక మంది పోలీసులు వీర మరణం పొందారు. వారి త్యాగాలకు గుర్తుగా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల వారోత్సవాలు జరుపుకొని దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు యేటా నివాళులర్పిస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో సేవ్ ద లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండర్ ముప్పిడి రాజ్ కుమార్,గవర్నమెంట్ సివిల్ హాస్పిటల్ కరీంనగర్ డాక్టర్ ఉషారాణి,పోలీసు సిబ్బంది మరియు చొప్పదండి మండల ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ప్రజల భద్రత కోసం పోలీసులు చేస్తున్న త్యాగాలు మరువలేం

**– ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.**

జనం రిపోర్టర్,ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, అక్టోబర్ 24 :ప్రజల రక్షణ కోసం ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న పోలీసులకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. కంచికచర్ల ఓసి క్లబ్ నందు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, శక్తివంచన లేకుండా పనిచేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు పోగొట్టుకున్న వారి త్యాగాలు వెలకట్టలేనివని కీర్తించారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడడమే లక్ష్యంగా పోలీసులు విధులు నిర్వహిస్తారున్నారు. 24 గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటారు. దేశ సరిహద్దుల్లో సైనికులు దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం అర్పిస్తారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఈ క్రమంలో రక్తదాన శిబిరంలో స్వచ్ఛంధంగా పాల్గొన్న ప్రతిఒక్కరికీ తంగిరాల సౌమ్య ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసారు. నిత్యం శాంతిభద్రతలు కాపాడే విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ అమరవీరుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.





# జీవాలకు నట్టల మందు పంపిణీ

జనం న్యూస్, నార్పల: పశుసంవర్ధక శాఖ అధికారులు గురువారం దుగుమరి, నరసాపురం, నీలి తొట్టిపల్లి గ్రామాల్లో జీవాలకు నట్టల మందు పంపిణీ చేశారు. జీవాలకు నులిపురుగుల నివారణ కోసం నట్టల మందు ఈనెల చివరి వరకు పంపిణీ చేస్తున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ గోవిందరాజులు, ప్రణతి, రాము, జీవాల పెంపకం దారులు పాల్గొన్నారు.




# నిడుబ్రోలు డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన కమిషనర్ రమేష్ బాబు

పొన్నూరు అక్టోబర్ 24. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణ శివారు డంపింగ్ యార్డును గురువారం కమిషనర్ రమేష్ బాబు పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లో చెత్త వ్యర్ధాలు క్రమబద్ధంగా వేస్తున్నారా లేదా, తడి చెత్త పొడి చెత్త శుద్ధికరణ కేంద్రాన్ని పరిశీలించారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి డంపింగ్ యార్డులో విధులు సక్రమంగా నిర్వహించాలని హెచ్చరించారు. మున్సిపల్ ట్రాక్టర్ల ద్వారా వచ్చే వ్యర్ధాలు రోడ్లపై వేయకుండా యార్డులోనే క్రమబద్ధంగా వేయాలని సూచించారు.







# ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి: కమిషనర్ రమేష్ బాబు





పొన్నూరు అక్టోబర్ 24. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా,పొన్నూరు ఈనెల 22 నుండి పొన్నూరు పట్టణంలో వార్డు సచివాలయాల పరిధిలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేశామని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు గురువారం మీడియాకు తెలిపారు. ఎస్ పీ పీ రోడ్డు, ఎంపీయుపి స్కూల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ ఆధార్ కార్డులలో సవరణలు ఇతర సమస్యలను ఆధార్ కేంద్రాలలో పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఈనెల 26వ తేదీ వరకు ప్రజలు ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు,

**– అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాదిరి పృథ్వీరాజ్.**

పటాన్చెరు నియోజకవర్గం, అక్టోబర్ 24, జనం రిపోర్టర్, పటాన్చెరు పట్టణం జేపీ కాలనీలోని శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఎం డి ఆర్ యువసేన సభ్యుడు ప్రణీత్ చారి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాదిరి పృధ్వీరాజ్ వచ్చినారు, ఇక్కడ నిర్వహించినటువంటి (అన్న ప్రసాదం )అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానము చేసి స్వామి వారి యొక్క ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించారు,



# విజ్ఞాన్స్ ఇండస్ట్రియల్ డైరక్టర్‌కు డ్రోన్ హ్యాకథాన్ అవార్డు.






పొన్నూరు అక్టోబర్ 24. జనం రిపోర్టర్: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్‌జె యూనివర్సిటీలో ఇండస్ట్రియల్ డైరక్టర్‌గా సేవలందిస్తున్న ప్రసాద్ పాండాకు డ్రోన్ హ్యాకథాన్‌లో అవార్డు లభించిందని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్ వారు మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ప్రతిష్టాత్మకంగా న్విహిస్తున్న "అమరావతి డ్రోన్ సమ్మిట్%–%2024"లో తమ వర్సిటీకు చెందిన ఇండస్ట్రియల్ డైరక్టర్ ప్రసాద్ పాండాకు డ్రోన్ హ్యాకథాన్‌లో మూడవ బహుమతి అందుకున్నారని వెల్లడించారు. ఈ అవార్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్‌మోహన్ నాయుడు చేతుల మీద అవార్డుతో పాటు రూ.50,000 వేల నగదు బహుమతిని పొందారని తెలియజేసారు. పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాల పర్యవేక్షణ కోసం డ్రోన్‌లను ఎలా ఉపయోగించుకోవచ్చు? ప్రాజెక్ట్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్, పట్టణ అభివృద్ధికి డ్రోన్‌లను ఉపయోగించడానికి అత్యంత ప్రభావవంతమైన విధానాన్ని ప్రతిపాదించినందుకు గాను ఈ అవార్డు లభించిందన్నారు. ఈ ప్రాజెక్ట్ నగరాల్లో ట్రాఫిక్ నమూనాలను పర్యవేక్షించడానికి, డ్రోన్‌ల వినియోగాన్ని, రహదారి నిర్వహణ లేదా కొత్త మౌలిక సదుపాయాలు అవసరమయ్యే ప్రాంతాలను అధికారులు గుర్తించడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఈ చురుకైన విధానం మరింత సమర్థవంతమైన పట్టణ అభివృద్ధికి, ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, వనరులను బాగా కేటాయించడానికి దారితీస్తుందన్నారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, ఎస్ఈసీ ఇండస్ట్రీస్ నుండి నిపుణుల బృందంతో కలిసి పని చేస్తూ విద్యుత్ లైన్లు, గ్యాస్ పైప్‌లైన్‌లు, ఇతర ముఖ్యమైన యుటిలిటీల కోసం డ్రోన్ ఆధారిత తనిఖీ వ్యవస్థల రూపకల్పనపై దృష్టి సారించారని, ఇది ప్రమాదాలను నివారించాలనే లక్ష్యంతో రూపొందించామన్నారు. ఈ డ్రోన్‌లు నిత్యం కీలకమైన మౌలిక సదుపాయాలను పర్యవేక్షిస్తాయన్నారు. ఈ డ్రోన్ల భద్రత, విశ్వసనీయత, సమర్థవంతమైన పట్టణ ప్రణాళికను నిర్ధారిస్తాయని పేర్కొన్నారు. బహుమతి సాధించిన ఇండస్ట్రియల్ డైరక్టర్ ప్రసాద్ పాండాను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, డైరక్టర్లు, అధిపతులు అభినందించారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**–తాసిల్దార్ కు మరియు ఎమ్మెల్యేకు వినతి పత్రాల అందజేసిన డీజేఎఫ్ జిల్లా కమిటీ....**







రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం: అక్టోబర్ 23.వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని కోరుతూ .. డీజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలకుర్తి, అంతర్గాం, రామగుండం మండల తహసిల్దార్ లకు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లకు వినతి పత్రాలను జిల్లా అధ్యక్షులు కల్లపెల్లి కుమార్ ఆధ్వర్యంలో సమర్పించారు. ఈ సందర్భంగా డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్లపెల్లి కుమార్ మాట్లాడుతూ.. అక్రిడిటేషన్ తో సంబంధం లేకుండా యూనియన్లు ,మీడియాలు అనే వివక్షత లేకుండా, చిన్న పెద్ద అనే తారతమ్యం చూపకుండా అందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలని అన్నారు. చిన్న పత్రికలు, పెద్ద పత్రికలు, డిజిటల్ మీడియా, పిడిఎఫ్ పత్రికలు, యూట్యూబ్ వెబ్ న్యూస్ ఛానల్ లో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అందరికీ ప్రభుత్వ ఫలాలు దక్కాలని కోరారు. జిల్లా అధ్యక్షులు కల్లెపెల్లి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి శివరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, మహిళా జిల్లా అధ్యక్షురాలు పోలు దాసరి రజిత, సమన్వయ కమిటీ చైర్మన్ తాండ్ర శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పోతుల జాన్, జిల్లా ప్రచార కార్యదర్శి కన్నం అవినాష్, రామగుండం మండలం అధ్యక్షుడు మామిడి స్వామి కన్నూరి జెస్ తదితరులు పాల్గొన్నారు.

# క్యూర్ అమరచింత గా చేయడమే డే-జాయ్ మోడరన్ ఆయుర్వేద మందుల లక్ష్యం

అమరచింత వనపర్తి జిల్లా అక్టోబర్ 24 జనం రిపోర్టర్ మానవుని లోని అన్ని రోగాలను డే జాయ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ రాజస్థాన్ కంపెనీ మోడ్రన్ ఆయుర్వేద మందుల లక్ష్యమని డాక్టర్ సివి రావు డాక్టర్ సామ్రాజ్య లక్ష్మి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని మత్స సహకార సంఘం భవనంలో దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడిన వారికి డే జాయ్ మందుల పనితీరును వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మందులు లక్ష్యం మానవుని దీర్ఘకాలిక వ్యాధులుకు సర్వే రోగ నివారిణి ఈ మందులని అన్నారు. షుగర్, హెచ్ఐవి, థైరాయిడ్, క్యాన్సర్, సోరియాసిస్ వ్యాధులకు ఈ మందులు ఎంతో ఉపకరిస్తాయని ఆయన అన్నారు లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు.



# ఓటు హక్కు ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత

**- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



జనం రిపోర్టర్, ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, అక్టోబర్ 24 కృష్ణ,గుంటూరు శాసనమండలి ఓటర్ల ప్రక్రియను మరింత ముందుకు తీసుకెళ్లడానికి గ్రాడ్యుయేట్స్ లో అవగాహన కల్పించుటకు ప్రత్యేకంగా నందిగామ గాంధీ సెంటర్ లో శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ప్రారంభించడం జరిగినది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత సమాజం బాగుండాలి అంటే సరైన నాయకులను ఎన్నుకోవలసిన అవసరం ప్రతి ఒక్క పౌరుడి మీద ఉందని. వచ్చేనెల 6 వ తారీకు ఓటరు నమోదు కు చివరి రోజు కాబట్టి .. పట్ట భద్రులు అందరూ ఓటు నమోదు చేసుకోవలసిందిగా తమ ఓటు హక్కును చక్కగా వినియోగించుకోవలసినదిగా కోరారు.

# విలీన సమస్యలు అమరావతి సచివాలయం లో వినతి ఇన్చార్జి

- మంత్రి చొరవ తో మండల సమస్యలపై
- ప్రత్యేక దృష్టి
- పరిష్కార దిశ గా మొదటి మెట్టు
- విలీన గోడు విన్నవించుకున్న ముప్పా శ్రీనువాస్



ఎటపాక అక్టోబర్ 24జనం రిపోర్టర్ ఎటపాక : గత కొన్నిరోజుల క్రితం రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యా రాణికి ఎటపాక మండలం గ్రామానికి చెందిన అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్పా శ్రీను వాస్ విలీన మండలాల సమస్యలపై మంత్రి కి విన్నవించుకున్నారు. ఆ నేపథ్యంలో గురువారం మంత్రి స్పందించి విలీన మండలాల్లో సమస్యలు పై దృష్టి పెడతామని మాటయిచ్చారని, దీంతో సెక్రటరీయేల్ అమరావతి నుండి మరల మంత్రి పిలుపు రావడంతో గురువారం అమరావతి సచివాలయం లో గుమ్మడి సంధ్య రాణికి పలు సమస్యలు వివరించారు. మండలంలోని పాఠశాలల భవనాలు, విద్యార్థుల కష్టాలపై వివరించారు. గోదావరి వరదలు, బాధితుల కష్టాలు, పోలవరం పరిహారం చెల్లింపులో గందరగోళం వంటి అంశాలపై ఆయనకు చెప్పాన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలను విన్నవించారు. ప్రస్తుతం నెలకొన్న సమస్యలు విద్యా,వైద్యం సమస్య పరిష్కరించాలని, ఎటపాక నుండి తురుబాక వరకు రోడ్డు పాడై గుంతలు, గుంతలు గా ఏర్పడి ఉ ందని, దానిని వెంటనే మరమత్తులు చేపట్టాలన్నారు. వ్యవసాయ సాగు, త్రాగునీటి కోసం ఇరిగేషన్ ఏర్పాటు చేయాలనీ, గిరిజనుల కోసం వ్యవసాయ బోర్లు, మోటార్లు మంజూరు చేయాలనీ, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉ ద్యోగులను భర్తీ చేయాలని అమరావతి సచివాలయంలో విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో జెట్పిటిసి గోడేటి రవికుమార్, సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, రైతు నాయకులు ముప్పా రామ్ ప్రసాద్, గిరిజన విభాగం కార్యదర్శి ఉయికే ముత్తయ్య, ఎస్సి సెల్ కార్యదర్శి పసుపులేటి రాంబాబు, తెలుగు యువత అవలాల ముకేష్, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీలు అవకతవకలు జరిగితే చర్యలు తప్పవు: లిలితహసిల్దార్ జియావుల్ హక్.





పొన్నూరు అక్టోబర్ 24. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని శ్రీ ఆర్యవైశ్య కళ్యాణ మండప%శీ% నందు గురువారం పొన్నూరు పట్టణ ,రూరల్ పరిధిలోని చౌక ధరల డిపో డీలర్లు, ఎం.డీ.యూ. ఆపరేటర్లతో తహసిల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమావేశంలో రేషన్ కార్డుదారులకు సరుకుల పంపిణీ ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి 1వ తారీకు నుంచి 18 వ తారీకు లోపు పూర్తిస్థాయిలో 100% పంపిణీ పూర్తి చేయాలన్నారు. పంపిణీలో పూర్తిపారదర్శకతతో పంపిణీ చేయాలని అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం కందిపప్పు, జొన్నలు కూడా ఈ నెల నుండి పంపిణీ ప్రారంభిస్తుందని పేర్కొన్నారు. జబిలే వాళ్ళు ఉంటే వారు కొంత జొన్నలు, కొంత బియ్యం కార్డుదారులకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో వైద్య శిబిరం.





పొన్నూరు అక్టోబర్ 24. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు ఏజీఎం నూతలపాటి అంజియ్య ఆధ్వర్యంలో ఆర్ ఐ అప్పాజీ ,సి ఓ గోపి, సహకారంతో హెల్తి ఇండియా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా పాఠశాల విద్యార్థులకు దంత , జనరల్ వైద్య పరీక్షలు సిబార్ దంత వైద్యశాల వారి సహాయ సహకారంతో నిర్వహించడమైనది. విద్యార్థులకు వైద్య పరీక్షలు అందించి తగు సలహాలు సూచనలు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సిబార్ వైద్యశాల సిబ్బందికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ శేఖర్ అనూష, ఉపాధ్యాయులు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రీ సర్వే గ్రామసభకు 8 ఫిర్యాదులు నమోదు



రేపల్లె అక్టోబర్ 24 జనం రిపోర్టర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో పరిసరపాడు గ్రామంలో రీ సర్వే పై అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది ఈ సందర్భంగా తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో మండలంలో కారుమూరు పరిసపాడు నల్లూరిపాలెం గ్రామాల్లో పూర్తిస్థాయిలో సర్వే కార్యక్రమం జరిగిందని అయినప్పటికీ కొందరి రైతులలో అనుమానం వలన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రీసర్వ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమానికి 8 మంది రైతులు తమ సమస్యలపై అర్జీలు దాఖలు చేశారని అన్నారు జిల్లా కలెక్టర్ చూసిన మేరకు వాటిని సరి చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాంబాబు మండల సర్వేయర్ గ్రామ సర్వేయర్ వీఆర్వో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఈనెల 30న పొన్నూరు మండలం సర్వసభ్య సమావేశం.

పొన్నూరు అక్టోబర్ 24. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 30వ తారీఖున నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ భవనం పద్మలీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమావేశంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తో పాటు మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తారని అన్నారు.



# కృపా గాస్పెల్ చర్చి ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణి.

ఎటపాకఅక్టోబర్ 24జనం రిపోర్టర్ అల్లూరి సీతారామ రాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో గల నాలుగు మండలాల్లో, ఒక్కొక్క మండలంలో ఒక్కొక్క రోజు సువార్త కేంప్ ను నిర్వహించడం జరిగింది.చివరి రోజున గురువారం కృపా గాస్పెల్ చర్చి పాస్టర్ ఉ యికె పిటర్ సింగయ్య నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు, చీరలు, చిన్న పిల్లలకు నోట్ బుక్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పాస్టర్లు హాజరయ్యారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు, పాలకులతో పాటు ప్రభుత్వ అధికారులు ఎంతో కీలకం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారి హెచ్చరిక.

కుత్బుల్లాపూర్ జనం రిపోర్టర్ అక్టోబర్ 24 ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయం సమావేశంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో నిర్మాణ దశలో ఉన్న పనులపై, పెండింగ్ పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు, పాలకుల తో పాటు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. చెత్త తరలింపులో నిర్లక్ష్యం వద్దు... చెత్తను తరలించడంలో శానిటేషన్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా అన్ని చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి. అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు కలిగితే చర్యలు తప్పవు. ఓపెన్ జిమ్ లను సక్రమంగా నిర్వహించాలి.. కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ లలో ఇప్పటికే ఉన్న ఓపెన్ జిమ్, పార్కులను సక్రమంగా నిర్వహించడంతో పాటు నూతన ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలి. అదేవిధంగా పార్కుల్లో అవసరానికి అనుగుణంగా ఒకటి లేదా రెండు హై మాస్ లైట్లను ఏర్పాటుచేయడంతో పాటు ఉచిత మంజీరా నీటి కనెక్షన్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీలలో ప్యాచ్ వర్క్ పనులను వెంటనే పూర్తిచేయాలి... వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా కాలనీలలో తవ్విన సీసీ రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను తాత్సారం చేయకుండా వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలి. అదేవిధంగా ప్రగతి నగర్ స్మశాన వాటికలో బోరెవెల్, విద్యుత్ దీపాల ఏర్పాటుతో పాటు వాటి నిర్వహణపై చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, ఇంచార్జ కమిషనర్ దిలీప్ కుమార్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి లు బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల

- గత ఏడాది కన్నా ఇది రూ.50 కోట్లు అధికం
- ఒక్కొక్క కార్మికునికి రూ.93,750 బోనస్ చెల్లింపు....
- ఈ రోజు మధ్యాహ్నం కల్లా కార్మికుల ఖాతాల్లో బోనస్ జమ....
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటన....




రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం: అక్టోబరు 24.సింగరేణి లో దీపావళి బోనస్ గా పిలవబడే పి.ఎల్.ఆర్.ఎస్. (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్ ను నేడు శుక్రవారం సింగరేణి కార్మికులకు చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ 358 కోట్ల రూపాయలను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ను ఆదేశించారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం కల్లా దీపావళి బోనస్ ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750 లు అందుకోనున్నారు. దీపావళి బోనస్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు వర్తిస్తుంది.జే.బీ.సీ.సీ.ఐ. విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా ,కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్ ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంటోంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలిచ్చారు. ఈ నెలలో దీపావళి బోనస్ తో కలిపి కార్మికులకు దాదాపు రూ.1250 కోట్ల చెల్లింపులు. కాగా ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద 796 కోట్ల రూపాయలను కంపెనీ పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి సగటున 1 లక్షా 90 వేల రూపాయలు అందాయి. అలాగే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేల చొప్పున చెల్లించారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద ఒక్కొక్క కార్మికునికి 25వేల రూపాయలు చొప్పున మరో 90 కోట్ల రూపాయలను కంపెనీ చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.93,750లు లభిస్తాయి. మొత్తమ్మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1250 కోట్ల ను కంపెనీ చెల్లించింది. ఈ విధంగా సగటున సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు మూడు లక్షల రూపాయల వరకు అందుకున్నారు. బోనస్ చెల్లింపుపై తగు ఏర్పాటు చేయాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ పర్సనల్, ఫైనాన్స్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ బోనస్ డబ్బులను దుబారా చేయవద్దని, ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలని లేదా కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# "సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర



**జనం రిపోర్టర్ - బాపట్ల :-** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు. వ్యాసరచన పోటీలలో ఉ త్సాహంగా పాల్గొన్న పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకె వ్యాసరచన పోటీలు జిల్లా ఎస్పీ తుషార్ డూడి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు, పోలీస్ శాఖ పట్ల మంచి దృక్పథం, స్ఫూర్తి కల్పించే సదుద్దేశంతో వ్యాసరచన పోటీలు నిర్వహించామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. ఎస్పీ ఆదేశలతో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని పలు స్కూళ్లు, కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో "సైబర్ నేరాల నియంత్రణలో యువత పాత్ర" అను అంశంపై వ్యాసరచన పోటీలను జిల్లా పోలీస్ అధికారులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 31వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా గురువారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని పలు స్కూల్ లు, కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు "సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర" అను అంశంపై పోలీస్ అధికారులు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థి దశ నుంచే సమాజం, పోలీస్ వ్యవస్థ, చట్టాలు, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన పెరుగుతుందన్నారు. తద్వారా సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ, వాటిని నియంత్రించేందుకు అవకాశం ఉంటుందన్నారు. బాధ్యతమైన పౌరులుగా ఎదిగి భవిష్యత్తులో సమసమాజాన్ని స్థాపిస్తారన్నారు. అంతేకాకుండా సమాజ శ్రేయస్సు, భద్రతల కోసం పోలీసులు అందిస్తున్న సేవలు, దైనందిన విధులు, త్యాగాలు పట్ల అవగాహన కలగడం వలన పోలీసులు పట్ల సమాజం పట్ల ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటారని తెలిపారు.

# రామచంద్రపురం అభివృద్ధి నిధులపై జిహెచ్ఎంసి సానుకూలత



పటాన్చెరు నియోజకవర్గం, అక్టోబర్ 24,జనం రిపోర్టర్, ఈరోజు జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో జిహెచ్ఎంసి నూతన కమీషనర్ ఇలంబర్తి ని, తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, రామచంద్రపురం లో ఉన్న ప్రధాన సమస్యలు మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్,థీమ్ పార్క్,మీట్ మార్కెట్,రాయసముద్రం చెరువు సుందరీకరణ,హిందూ స్మశానవాటికలో అభివృద్ధి,డివిషన్లో ఉ న్న సీసీ రోడ్ ల కొరకు ప్రతిపాదన ఇచ్చిన రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .కమీషనర్ సానుకూలంగా స్పందించి విడతల వారీగా నిధులు మంజూరు చేసి,త్వరలోనే డివిజన్ అన్ని విభాగ అధికారులతో కలిసి పర్యటిస్త అని హామీ ఇవ్వడం జరిగింది.

# ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి మనాలి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్....

రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:అక్టోబర్ 24. గురువారం అంతర్గాం మండలం మద్దిరాల గ్రామంలో స్వర్గీయ మాటేటి శంకర్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో తుది శ్వాస విడిచిన విషయాన్ని ఉమ్మడి మండలాల కోఆర్డినేటర్ గాదె సుధాకర్ సమాచారం మేరకు, వెంటనే స్పందించిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి రాజ్ ఠాకూర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మాటేటి శంకర్ మృతికి సంతాపం తెలిపి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అనంతరం మృతుడికి భార్యతో పాటు ఆడపిల్లలు 6 సం"లు 9 సంవత్సరాల వయసు గల కుటుంబం ఇంటి పెద్ద దిక్కున కోల్పోయి శోకస%శీ%ద్రంలో రోదిస్తున్న వారికి ఆర్థిక సహాయం అందజేసి ,వారి పిల్లల చదువుల విషయంలో గానీ, మృతుడి భార్యకు ఉపాధి విషయంలో గానీ అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి భరోసా కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంజిఎన్ఆర్ఇజిఎస్, డ్వాక్రా మహిళల కు అవగాహన



రేపల్లె అక్టోబర్ 24 జనం రిపోర్టర్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను డో్క్రా మహిళల పనులను పరిశీలించేందుకు కేంద్ర బృందం పర్యటనకు వచ్చినట్లు ఎంపీడీవో శోభారాణి తెలియజేశారు గురువారం మండలంలోని సింగ్ పాలెం జిపి గుడ్డికాయలంక గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటిచ్చిందన్న ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మాట్లాడుతూ గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు గ్రామ సభల ద్వారా ఎంపిక చేసుకొని ఆ పనులను అధికంగా చేసుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు ద్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే అధిక మొత్తంలో రుణాలు పొందవచ్చునని డో్క్రా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వ్యాపారులుగా మారాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆమె తెలియజేశారు ఈ సందర్భంగా సచివాలయం భవనాలను పరిశీలన చేశారు ఈ కార్యక్రమంలో ఏపీ డి సువార్త, ఈవో పి ఆర్ డి సచివాలయ సిబ్బంది గ్రామ సర్పంచులు పాల్గొన్నారు

# భూ ఆక్రమణ పై పోలీస్ స్టేషన్ లో బాధితుని ఫిర్యాదు

అమరచింత వనపర్తి జిల్లా అక్టోబర్ 24 జనం రిపోర్టర్ తన వ్యవసాయ భూమిని కుర్వ రంగన్న అనే వ్యక్తి మంగళవారం అర్ధరాత్రి జెసిబి, ట్రాక్టర్, డోజర్లతో దున్నాడని వనపర్తి జిల్లా అమరచింత మండలం నందిమల్ల గ్రామానికి చెందిన కుమ్మరి గోవిందు అతని బంధువులు శ్రీను, సాయికుమార్, ములిందర్ అమరచింత పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు అమరచింత ఎస్సై సురేష్ గురువారం నందిమల్ల గ్రామ శివారులోని సర్వే నంబర్ 230 భూమిలో బాధితులు చెప్పిన ప్రకారం ధ్వంసమైన భూమిని పరిశీలించారు. గత 14 సంవత్సరాలుగా సర్వే నంబర్లు 230,231లో భూ సరిహద్దు వివాదం కోర్టులో ఉండగా అర్ధరాత్రి తన భూమిని జెసిబి తో ధ్వంసం చేసి వ్యవసాయ వ్యవసాయ బావిని పూడ్చి, తమ పొలంలోని పైపులైన్లను ధ్వంసం చేశారని ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన భూ సరిహద్దు వివాదాన్ని అక్కడికి చేరుకున్న గ్రామ పెద్దలతో ఎస్సై చర్చించారు దాదాపు కొన్ని సంవత్సరాలుగా ఇద్దరి మధ్య ఎకరా పొలం వివాదం నడుస్తుందని గ్రామ పెద్దలు ఎస్సైకి తెలిపారు. రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లనే సమస్య జటిలమవుతుందని గ్రామ. ఎంతోమంది తహసిల్దార్లు మారినా ఈ భూ వివాద సమస్యను పరిష్కరించడం లేదని ఆరోపించారు. ఈ సమస్య కొలిక్కి రావాలంటే తహసిల్దారు మోకా మీదికి వచ్చి విచారణ చేపట్టాలని గ్రామ పెద్దలు ఎస్సై సురేష్ కు తెలిపారు. బాధితుల వాంగ్మూలాన్ని తీసుకున్న ఎస్ఐ సురేష్ ఈ ఘటనకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని బాధితులకు హామీ ఇచ్చారు.



# భూముల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు అధికారులు తీసుకోవాలి

## – పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి : చౌడపూర్ అక్టోబర్ 24( జనం రిపోర్టర్) గురువారము చౌడపూర్ మండలంగ్రామంలో మందిపాల్ మరియు మక్తల్ వెంకటాపూర్ రైతులతో ఏర్పాటు చేసిన సమావేశం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ నాయక్ తో కలిసి రైతుల సమస్యలను అసైన్మెంట్ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా మీ దగ్గరకే మేము వస్తాము , మీ సమష్యలను పరిస్కరిస్తామన్నారు. అస్సైన్మెంట్ బూముల రైతులు ఎటువంటి తొందరపాటు పడకుండా తహసిల్దార్ మరియు ఆర్డిఓ కార్యాలయాల చుట్టూ తిరగరాదని ఆయన అన్నారు. అసైన్మెంట్ భూములకు సంబంధించి ప్రభుత్వం నుండి ఇచ్చే కాగితము మీ చేతిలో ఉండే మీకు ఎటువంటి భయం లేకుండా ఆధారంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందించే రైతు బీమా, రైతు భరోసా అన్ని పథకాలకు అర్హులు అవుతారని, మీ వారసత్వానికి మీ ఆస్తి చెందుతుందని అన్నారు. మీ సమస్యలను పరిష్కరించడానికి ఎవరెవరు, ఎన్ని టీమ్లను ఏర్పాటు చేయాలో ప్లాన్ చేస్తామన్నారు. అనంతరం చౌడాపూర్ మండలం లోని మక్తవెంకటాపూర్ , మంది పాల్ గ్రామాల్లో అసైన్మెంట్ భూముల పర్యవేక్షణ పరిష్కారం కొరకు రైతుల వద్దకు మేమే వచ్చి మీ భూమి సర్వే చేసి ఎంత భూమి మీ ఆధీనంలో ఉన్నది, అట్టి భూమిని ప్రభుత్వ రికార్డుల ప్రకారం సరి చేయడం జరుగుతుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని రైతులకు సూచించారు. ఈ కార్య క్రమంలో జిల్లాకలెక్టర్ ప్రతీక్ జైన్,అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్. ఆర్డీవో వాస్తు, ఏడి సర్వే ల్యాండ్ రాంరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్యాలయంలో దసరా వేడుకలు ముగింపు

నరసాపురం అక్టోబర్ 24 జనం రిపోర్టర్: నరసాపురం మున్సిపల్ కార్యాలయంలో దసరా వేడుకలు ముగింపు సందర్భంగా గురువారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే నాయకర్ కు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు ఐక్యతగా దసరా వేడుకలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు కోటిపల్లి సురేష్, పాలూరి బాబ్జి, జయరాజు,సఖినేటిపల్లి సురేష్, కేసరి గంగరాజు, జిల్లెల్ల దిలీప్, బొమ్మిడి సూర్యకుమారి, తోట అరుణ, మున్సిపల్ ఆర్ఐ నానాజీ, తదితర సిబ్బంది,మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# సిల్వర్ మెడల్ సాధించిన జయగిరి ముద్దుబిడ్డ

హసన్ పర్తి మండలం అక్టోబర్ 24 జనం రిపోర్టర్ రాష్ట్రస్థాయిలో టైక్వాండో పోటీలు గద్వేల్ జిల్లాలో నిర్వహించడం జరిగింది అందులో అండర్ 17 ఇయర్స్ 68కేజీ విభాగం లో సిల్వర్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన తాళ్లపల్లి స్నిగ్ధ గౌడ్ %ఱ/శీ% తాళ్లపల్లి వెంకటేశ్వర్లు హసన్ పర్తి మండలం జయగిరి గ్రామస్థురాలు.ఎంవైపి-4 ఐబి (9 తరగతి ) కిల్ స్టోక్ ఇంటర్నేషనల్ స్కూల్ రామారం ఈ కార్యక్రమంలో కోచ్ మహమ్మద్ రియాజ్, పి జితేందర్ ఫిజికల్ డైరెక్టర్ సెక్రెటరీ జోగులాంబ గద్వాల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




# రవాణాశాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్

మొగల్తూరు అక్టోబర్ 24 జనం రిపోర్టర్ : స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో నేషనల్ హైవే 216 పై గురువారం భీమవరం రవాణా శాఖ అధికారులు ఇన్సూరెన్స్, హెల్మెట్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ఇన్సూరెన్స్ పత్రాలు లేని , హెల్మెట్ ధరించని 24 మంది వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ఈ డ్రైవ్ లో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు సిహెచ్ వెంకటరమణ , కె ఎస్ ఎన్ ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు ఎన్ ఐ ఎస్ లక్ష్మి, ఎం రవికుమార్, పాణి తేజ లు పాల్గొన్నారు



# ఏకలవ్య పాఠశాల పర్యవేక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

జనం రిపోర్టర్ బుట్టాయిగూడెం ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం విప్పలపాడు గ్రామంలోని ఏకలవ్య స్కూల్ విజిట్ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ఉద్దేశం పోలవరం నియోజకవర్గంలో మరో ఏకలవ్య స్కూల్ మరియు కళాశాల నిర్మించాలని పుట్టా మహేష్ కుమార్ తెలియజేయడం జరిగింది. స్కూలు సిబ్బందితో మరియు విద్యార్థి విద్యార్థినులతో ముఖాముఖిగా సంభాషించి వారి యొక్క పరిస్తుతలను, అవసరాలను తెలుసుకోవడం జరిగింది.. ప్రతి సమస్యను వీలైనంత త్వరగా తీరుస్తానని ఎంపీ మరియు పోలవరం శాసనసభ్యులు వారు హామీ ఇవ్వడం జరిగింది. పోలవరం నియోజకవర్గం లోని గిరిజన ప్రాంత విద్యార్థులకు ఏకలవ్య స్కూల్ ఒక వరం లాంటిదని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు.. మరో ఏకలవ్య స్కూల్ నిర్మించడానికి కృషి చేసిన పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. అనంతరం ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొని, ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరించారు బుట్టాయిగూడెం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు, అదనపు గదులను నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గంలోని అధికారులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...



# శనగ, మైసూర్ పప్పులను 'భారత్ బ్రాండ్'లో చేర్చిన కేంద్రం




శనగ, మైసూర్ పప్పులను కేంద్ర ప్రభుత్వం 'భారత్ బ్రాండ్'లో చేర్చింది. దీంతో శనగపప్పు కేజీ రూ.60, మైసూర్ పప్పు కేజీ రూ.89కే లభించనుంది. పెరుగుతోన్న ధరలను నియంత్రించే ప్రయత్నంలో భాగంగానే సబ్సిడీపై పప్పులను అందించాలని కేంద్రం నిర్ణయించింది. కాగా, మార్కెట్ లో శనగపప్పు రూ.110, మైసూర్ పప్పు రూ.115కు పైనే ఉంది. అమెజాన్, జియోమార్ట్‌తో పాటు బిగ్‌బాస్కెట్, బ్లింకిట్‌లో ఆర్డర్ పెట్టుకోవచ్చు.

# ఆదర్శ రైతుగా వడ్డీ వారి పాలెం రైతు

రేపల్లె అక్టోబర్ 24 జనం రిపోర్టర్ హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో ఉన్న జాతీయ వరి పరిశోధన సంస్థలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలోగురువారం ఆదర్శ రైతుగా ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా రేపల్లె మండలం వడ్డీ వారి పాలెం గ్రామానికి చెందిన తులం రమణ ఎంపిక కాబడ్డారు. ఆదర్శ రైతు అవార్డు ను తెలంగాణ ప్రభుత్వ రైతు సలహా సంఘం చైర్మన్ కోదండరెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆల్డస్ జానయ్య చేతుల మీదుగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.మ సుందరం గారు, %ూూూ=×% డైరెక్టర్ డాక్టర్ షేక్ నాగుల్ మీరా పాల్గొన్నారు. అవార్డు గ్రహీత తులం రమణ గారు మాట్లాడుతూ ఈ ఆదర్శ రైతు అవార్డు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు అందుకున్న తులం.రమణ గారిని గ్రామ సర్పంచ్ వడ్డి. లక్ష్మోజి గారు అభినందించారు..

# రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక




నందలూరు, అక్టోబర్ 24, జనం రిపోర్టర్ ఉమ్మడి కడప జిల్లా స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్ జి ఎఫ్) క్రీడల్లో భాగంగా అండర్ 14 మరియు అండర్ 17 విభాగంలో క్యారమ్స్ పోటీల్లో నందలూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు తేజ కృష్ణ, పెంచలయ్య, నరసింహా, స్వర్ణలత,వెంకట స్నేహ, మల్లికార్జున,మాలశ్రీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.శ్రీనివాసులు,ఫిజికల్ డైరెక్టర్ ఎస్. క్రిష్ణయ్య,అసిస్టెంట్ హెడ్ మాస్టర్ షేక్ రౌఫ్ బాష తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల బయనపల్లి మండలం చింతకొమ్మదిన్నె లో జరిగిన అండర్ 14 విభాగంలో ఖోఖో పోటీల్లో ఉమ్మడి కడప జిల్లా స్థాయి లో మొదటి స్థానంలో నిలిచిన 7 వ తరగతి విద్యార్థి నాగచైతన్య కూడా రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం హర్షనీయమని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణించి ఉత్తమ పౌరులుగా తయారు కావాలని కోరారు.

# బిఎస్పీ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన టప్ప కృష్ణ..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి చేవెళ్ల అక్టోబర్ 24 (జనం రిపోర్టర్) చేవెళ్ల నియోజకవర్గం లోని జిల్లా స్థాయి సమావేశం నిర్వహించిన సందర్భంగాబీఎస్పీ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షుడు పల్నాటి రాములు ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులుగా అధ్యక్షుడిగా టప్ప కృష్ణ నియమితులయ్యారు.గురువారం బిఎస్పీ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు పల్లాటి రాములు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల దర్మేందర్,మరొక రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్రహం లింకన్,జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు కాటేపాక రమేష్,జిల్లా ప్రదాన కార్యదర్శి పానుగంటి ప్రవీణ్ పాల్గొని పార్టీ బలోపేతం కోసం ప్రస్తావించారు.అనంతరం నియోజకవర్గం అధ్యక్షుడిగా టప్ప కృష్ణను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పల్లాటి రాములు నియామాక పత్రం అందజేసి శుభాకాంక్షలు చాటారు. నాపై విశ్వాసం కలిగిన పార్టీ పగ్గాలు అప్పజెప్పినందుకు ధన్యవాదములు తెలుపుతూ పార్టీకి పూర్వ వైభవం కోసం కృషి చేస్తానని టప్ప కృష్ణ అన్నారు.ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు అనంత రాములు,బిక్షపతి, ప్రభాకర్, ప్రశాంత్, యాదగిరి కాశీ విశ్వనాథ్ తదితరులున్నారు.



# పుస్తక ఆవిష్కరణ



నందలూరు,అక్టోబర్ 24, జనం రిపోర్టర్ మండలంలోని లయన్స్ క్లబ్ మరియు వాకర్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో గురువారం నాడు గ్రామపంచాయతీ గ్రంథాలయము నందు " %జుఫ్ ్తష్ణ్ఞ్ ఖీతీశీస్త్ర%" పుస్తకం డాక్టర్ జయ భాస్కరరావు చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు లయన్ మన్నెం రామ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకము నందు ఒక రోజును పనుల పరంగా, ప్రణాళిక బద్ధంగా ఎలా విభజించుకుని పని చేసుకుంటే సంపూర్ణమైన ఫలితం సాధించవచ్చు అన్న విషయాలు ఈ పుస్తకం చదవడం ద్వారా ఆచరించుకోవటానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. అనంతరం పుస్తకమును పాఠకులు చదువుకొనుట కొరకు గ్రంథాలయమునకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ కుర్రా మణి యాదవ్, వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోడపోతుల రాము, ఉప్పు శెట్టి సుధీర్, లయన్ కొత్తపల్లి రాజా చారి, గంధం గంగాధర్, గుండు సురేష్, వాకర్ గాడి సునీల్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# వై వి సుబ్బారెడ్డిని కలిసిన గుంటూరు జిల్లా వైసీపీ శ్రేణులు.

పొన్నూరు అక్టోబర్ 24. జనం రిపోర్టర్: వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఉమ్మడి గుంటూరు జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ గా నియమితులైన వైవి సుబ్బారెడ్డిని గురువారం తాడేపల్లి లోని ఆయన నివాసంలో జిల్లా వైసీపీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు. పొన్నూరు నియోజకవర్గ%శీ% సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ తో పాటు కావట్టి మనోహర్ నాయుడు, షేక్ నూరి ఫాతిమా, అన్నాబత్తుని శివకుమార్, వనమా బాల వజ్రబాబు కలిశారు.



# జగన్.. రా రాష్ట్రానికి... ఓ గంజాయి మొక్క

- అన్యాయాలు, అక్రమాలే అజెండాగా ఐదేళ్ల పాలన
- ప్రతిపక్ష హోదా లేకపోయినా కుటిల రాజకీయాలు
- వైఎస్ఆర్సిపి పాలనలో రెండు లక్షలకు పైగా అత్యాచారాలు
- జగన్మోహన్ రెడ్డిపై నిప్పులు చేరిగిన రెవెన్యూ శాఖ మంత్రి అనగాని.. ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి



రేపల్లె అక్టోబర్ 24 జనం రిపోర్టర్ రాష్ట్రానికి జగన్.. ఓ గంజాయి మొక్క అని అన్యాయాలు, అక్రమాలు, దోపిడీ, దౌర్జన్యాలతో ఐదేళ్లు రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన వ్యక్తి అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తీవ్ర విమర్శలు చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్న విధానాలపై నిప్పులు చెరిగారు. జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా లేకపోయినా సిగ్గు విడిచి రాష్ట్ర మంత్రి లోకేష్ పై విమర్శలు చేయడం విచారకరమన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలల్లో రెండు లక్షల మంది ఆడపిల్లలపై అఘాయిత్యాలు జరిగాయని గుర్తు చేశారు. దిశ చట్టం ఏర్పాటు చేశానని గొప్పలు చెప్పుకుంటున్న జగన్ అసలు దిశా చట్టం అనేది ఉందా అని ప్రశ్నించారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి లోకేష్ ను విమర్శించే స్థాయి జగన్ కు లేదని అన్నారు. మంత్రి లోకేష్ మంచి ఆశయాలతో యువత భవిష్యత్తుకు బాటలు వేయడానికి అనేక కంపెనీలను అమరావతి, విశాఖ, అనంతపురం, తిరుపతి పట్టణాలకు తీసుకురావడానికి కృషి చేస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఒక్క పరిశ్రమను తీసుకురాకుండా ఉన్న పరిశ్రమలను వెళ్ళగొట్టిన ఘనత నీది కాదా అని జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. తల్లి.. చెల్లిని చూడని వ్యక్తి మహిళా పక్షపాతం చెప్పటం సిగ్గుచేటని జగన్ పై విమర్శలు చేశారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలన రాష్ట్రానికి శాపమని 30 సంవత్సరాల అభివృద్ధి వెనక్కి వెళ్లిందని ఆరోపించారు. రూ.10 లక్షల కోట్ల రూపాయల పైచిలుక అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళి తీయించిన ఘనుడన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ 125 రోజుల పాలల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుకుంటూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని కొనియాడారు. మాజీ మంత్రి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనను కృష్ణ.. గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రజా ప్రభుత్వం అని ప్రజా సంక్షేమాన్ని కోరే ప్రభుత్వం అని కూటమి ప్రభుత్వాన్ని ప్రశంసించారు. 125 రోజుల పాలనా కాలంలో గాడిదప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింప చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్న గొప్ప వ్యక్తి సీఎం చంద్రబాబు అన్నారు. అబద్దాలే అజెండాగా ప్రజలను ఐదు సంవత్సరాలు నానా ఇబ్బందులకు గురిచేసిన జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించటం తగదన్నారు. తెనాలిలో మహిళ చనిపోతే ప్రతిపక్ష హోదా లేకపోయినా రెచ్చగొట్టే వ్యాఖ్యలతో మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన వ్యక్తి బాధ్యత లేకుండా నేరస్థుడు టిడిపి పార్టీకి చెందిన వ్యక్తి అంటూ మాట్లాడటం అవివేకమన్నారు. యువతరాన్ని నిర్వీర్యం చేసి గంజాయివనంగా రాష్ట్రాన్ని మార్చింది నీవు కాదా అని జగన్ ప్రశ్నించారు. రాష్ట్రంలో విధ్వంసకర వాతావరణము సృష్టించింది నీవు కదా అన్నారు. వరదలు వస్తే కోటి రూపాయలు ఇస్తున్నానని ప్రకటించిన నీవు కోటి రూపాయలు ఎవరికి ఇచ్చావని ప్రశ్నించారు. తండ్రి పాలన అడ్డం పెట్టుకొని రాష్ట్రాన్ని దోసేసావని అలాంటి నిన్ను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి లే దన్నారు. నీ నటనను ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారని, నీ పాలనకు చమర గీతం పాడారని గుర్తు చేశారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీలో ఉన్న నన్ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సభ్యత్వంలో విరివిగా పాల్గొని స్థానిక ఎన్నికల్లో సత్తాచాటుదాం..!!

– వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ "వడ్ల నందు..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి: దారూర్ అక్టోబర్ 24( జనం రిపోర్టర్) ధారూర్ మండల పరిధిలోని రుద్రారం, అవుసుపల్లి గ్రామాల్లో సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొని, మండల నాయకులతో ప్రతి గ్రామంలో విరివిగా సభ్యత్వంలో పాల్గొని స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తాచాటాలన్నారు.లి ఈ కార్యక్రమంలో పిఎసియస్ వైస్ చైర్మన్ రాజు నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అంజయ్య, మండల రైతుబంధు మాజీ అధ్యక్షులు వెంకటయ్య, మాజీ సర్పంచులు రాంచంద్రయ్య, యాదగిరి, ఉప సర్పంచ్ ఉలేందర్, గ్రామకమిటి అధ్యక్షులు ఉలేందర్, కృష్ణ, రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేబ్రోలులో భారీ గంజాయి పట్టివేత.. నలుగురు అరెస్ట్...

పొన్నూరు అక్టోబర్ 24. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం లో గురువారం 22.5 కేజీల గంజాయి స్వాధీనం చేసుకోవడంతో పాటు నలుగురు విక్రయదారులను పోలీసులు అరెస్టు చేశారు. పొన్నూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు కథనం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తెనాలి డిఎస్పి జనార్ధన్ రావు నేతృత్వ చేబ్రోలు మండలంలో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం తో దాడులు చేయగా నారాకోడూరు గ్రామ పరిధిలోని గజవల్లి స్పెల్లింగ్ వద్ద నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద 22.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమంగా తీసుకువచ్చి కాలేజీ విద్యార్థులకు, స్పిమ్మింగ్ మిల్లులోని కార్మికులకు, నిరుద్యోగులకు చిన్న చిన్న పొట్లాలుగా అమ్మి అధిక మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నట్లు గుర్తించారు. ముద్దాయిలను త్వరలో కోర్టుకు హాజరు పరుస్తామని పేర్కొన్నారు. దాడులలో చేబ్రోలు ఎస్సై వెంకటకృష్ణ, సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.



# మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో అలర్ట్

– తెలంగాణ, మహారాష్ట్ర, చతీష్ ఘడ్ సరిహద్దు జిల్లాల పోలీసులతో సమావేశం





రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:అక్టోబర్ 24. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్ర, తెలంగాణ, చతీష్ ఘడ్ పోలీసులు మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులతో గడ్చిరోలి ఎస్పీ క్యాంపు ఆఫీస్ లో అంకిత్ గోయల్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, గడ్చిరోలి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇట్టి సమావేశానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అధ్యక్షత వహించి, రాబోయే ఎన్నికలకు దృష్ట్యా మావోయిస్టుల కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి, ముఖ్యంగా మావోయిస్టుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత సమాచారాన్ని పరస్పరం చేరవేర్చుకోవాలని నిర్ణయించారు. ఫలితంగా మావోయిస్టులను కట్టడి చేయడం సులభతరమవుతుందని ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించవచ్చని సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. మెదట గా రామగుండం పోలీస్ కమీషనర్ , ఆసిఫాబాద్ ఎస్పీ , భూపాలపల్లి ఎస్పీ , మంచిర్యాల డీసీపీ ,ఎస్ వి రాఘవేంద్ర రావు, ఎసిపి రామగుండం కమీషనరేట్ ఆఫీస్ లో ఉన్న హెలిపాడ్ నుండి హెలికాప్టర్ ద్వారా గడ్చిరోలికి వెళ్లి సమావేశం కి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశం లో అధికారులు మాట్లాడుతూ... మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు, మూడు రాష్ట్రల పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ సాఫీగా ఎన్నికలు సాగేలా చూడాలని అన్నారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాల తో సరిహద్దులో వున్న సమస్యాత్మకమైన గ్రామల పై ప్రత్యేక దృష్టి సారించాలని,ఎన్ బి డబ్ల్యూ వారెంట్స్ ల విషయం లో మూడు రాష్ట్రాల పోలీసులు ఒకరి ఒకరు సహకరించుకోవాలని, మహారాష్ట్ర ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని సరిహద్దుల వద్ద భద్రతా చర్యలు పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. నేరాల కట్టడి, కేసుల విషయంలో ఒకరికొకరు సహకరించుకుందామని కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవా ల్సిన చర్యలపై ఇరురాష్ట్రాల అధికారులు చర్చించారు. అసెంబ్లీ ఎన్నికలు సజావుగా పూర్తయ్యేలా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.

ఈ సమావేశంలో ఎం శ్రీనివాస్ ఐజి , కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం, అంకిత్ గోయల్ డిఐజి, గడ్చిరోలి, అజయ్ శర్మ డిఐజి ఆపరేషన్ సిఆర్పిఎఫ్, అజయ్ శర్మ డి ఐ జి ఆపరేషన్ సిఆర్పిఎఫ్, కళ్యాణ్ ఎలేసెల ఎస్పీ కన్కెర్, వై.పి సింగ్ ఐపీఎస్ ఎస్పీ మొహాల మన్పూర్, నీలోత్పల్ ఐపీఎస్ ఎస్పీ గర్చిరోలి, నూరుల్ హసన్ ., ఎస్పీ భాంద్ర, ముమ్మక్క సుదర్శన్ ఎస్పీ చంద్రాపూర్, గోరక్ బామరె ఎస్పీ గొండియా కిరణ్ కారే ఎస్పీ భూపాలపల్లి, శ్రీనివాసులు ఎస్పి ఆసిఫాబాద్. రాబిన్సన్ గురియా అడిషనల్ ఎస్పీ నారాయణపూర్, దినేష్ సింహ అడిషనల్ ఎస్పీ బీజాపూర్, ఏ భాస్కర్ డిసిపి మంచిర్యాల, ఎం రమేష్ ఐపీఎస్ ఎడిషన్ ఎస్పి అడ్మిన్ గడ్చిరోలి, విశాల్ నాగార్గోజె డి.ఎస్.పి ఆపరేషన్ గడ్చిరోలి ,వి రాఘవేంద్రరావు ఏసిపి స్పెషల్ బ్రాంచ్ రామగుండం, రవీంద్ర భోసలే ఎస్డిపిఓ కురఖేడ, సూరజ్ జగతప్ ఎస్డిపిఓ,గడ్చిరోలి, జగదీష్ పాండే ఎస్డిపిఓ పెందరి, చైతన్యకాడం ఎస్డిపిఓ ఈటపల్లి, యోగేష్ రత్నాకర్ ఎస్ డి పి ఓ, హేడారి, అజయ్, కొకటే, ఎస్డిపిఓ అహిరి అమర్ మోహిత్, ఎస్డిపిఓ, భామ్రాగడ్,, శశికాంత్ దసుర్ కర్ ఎస్డిపిఓ, జిమలగట్ట, సందీప్ నాయక్ ఎస్డిపిఓ సిరంచ, షేరెనిక్ లోదా ఐపిఎస్., అడిషనల్ ఎస్పీ అహెరి , తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆశాజ్యోతి దాకే అభిమన్యుడు. చలసాని శ్రీనివాస్, రాష్ట్ర మేధావులు సంఘం అధ్యక్షులు



జనం రిపోర్టర్ పోలవర ఏలూరు జిల్లా పోలవరం మండలం బడుగు, బలహీన వర్గాల అభ్యుతి కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి, పేద ప్రజల ఆశాజ్యోతి దాకే అభిమన్యుడని రాష్ట్ర మేధావుల సంఘం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ అన్నారు.పోలవరం మండలం పట్టిసీమలో యామిని కళ్యాణ మండపంలో దాకే అభిమన్యుడు ఫౌండషన్ చైర్మన్ దాకే సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో దాకే అభిమన్యుడు పదిహేడవ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.తొలుత పట్టిసీమలో దాకే అభిమన్యుని విగ్రహానికి అతిధులు పూలమాలలు వేసి ఘననివాళు లు అర్పించాలు.అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ, పట్టిసీమలో పాఠశాలలకు బల్లలు, కుర్చీలు బహుకరించారు.ఈ సందర్భంగా చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు, బలిహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం పాటుపడిన మహెూన్నత వ్యక్తి దాకే అభిమన్యుడని అన్నారు. ఎస్ సి, ఎస్టీ, బిసి, మైనార్టీల వర్గాలు చదువుకోని ఉన్నత స్థితి కి రావాలని బలంగా కోరుకొని వారి కోసం నిరంతరం కృషి చేశారన్నారు.తన సొంత ప్రాంతంలో లోనే కాక,రాష్ట్ర స్థాయిలో పేదప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని అన్నారు. దాకే అభిమన్యుడు ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. దాకే అభిమన్యుని ఆశయాలకనుగుణంగా ఆయన ఫౌండషన్ ద్వారా పేద ప్రజలకు సేవలు చేస్తున్న కుమారుడు దాకే సుధీర్ కుమార్ ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గోపాల పురం మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, దాకే ఫౌండషన్ చైర్మన్ దాకే సుదీర్ కుమార్, దాకే స్వర్ణ లత, పోలవరం ఎంపిపి సుంకర వెంకట రెడ్డి, పట్టిసీమ సర్పంచ్ సబ్బారపు శ్రీరామ చంద్ర మూర్తి, గంగోలు సర్పంచ్ దాకే గంగా రాణి, దొండపూడి సర్పంచ్ మల్లిపూడి అచ్చిబాబు,మాలమహానాడురాష్ట్ర కార్యదర్శి సొబ్బన మోహన్, వైసిపీ మండల అధ్యక్షులు బుగ్గా మురళీ కృష్ణ,బిజెపి నాయకులు గంటా శ్రీనివాస్, కరిబండి నాగరాజు, బొరగం వెంకట లక్ష్మి,కామిశెట్టి నాగరాజు,గోపాలాపురం వైసిపీ నాయకులు గద్దే శేషగిరిరావు, గోపాల పురం ఎంపిపి ఉండవల్లి సత్య నారాయణ, కొయ్యే దుర్గారావు, దాకే ఆనంద్, గవర వెంకట్రామయ్యా,బీరా విజయ కుమార్, సన్ని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎన్నికలకు పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలి..

రేపల్లె అక్టోబర్ 24 జనం రిపోర్టర్ కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికలకు పట్టభద్రులందరూ దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియ పై పార్టీ శ్రేణులకు అవగాహనా కల్పించారు. కృష్ణ గుంటూరు జిల్లాల ఉమ్మడి అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అభ్యర్థిగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి పార్టీ శ్రేణులు అంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ అభ్యర్థుల లను ఓటర్లుగా నమోదు చేసే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకొని ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు నియోజకవర్గంలో ఉన్న ఓటర్లంతా దరఖాస్తు చేసుకునేలాగా ఆయా ప్రాంతాల నాయకులు సంఘటన కృషిచేసి ఎక్కువ సంఖ్యలో పట్టపధర్ల ఓట్ల నమోదు ప్రక్రియలు తమ వంతు కృషి చేయాలని కోరారు. నవంబర్ 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉన్న నేపథ్యంలో పట్టభద్రులు అందరు ఎమ్మెల్సీ ఎన్నికలకు దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. గత ఎన్నికల జాబితా లేదని, ప్రస్తుతం అందరూ నూతనంగా దరఖాస్తు చేసుకోవాలనే విషయాన్ని ఓటర్లకు తెలియజేసి చైతన్యపరచాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ మంత నా ఆలపాటి రాజేంద్రప్రసాద్ నాయకులు అనగాని శివప్రసాద్ టిడిపి పట్టణ అధ్యక్షులు పట్టాభి రామారావు, రూరల్ అధ్యక్షుడు రామాంజనేయులు, సుబ్రహ్మణ్యం, జీవి నాగేశ్వరరావు, తేజ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం



రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం:అక్టోబర్ 24. గోదావరిఖని కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం నియోజవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరై మాట్లాడుతూ.. రాబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్ కోసం గ్రాడ్యుయేట్స్ పూర్తి చేసిన వారి డాక్యుమెంట్స్ ( ఆధార్ కార్డు ,డిగ్రీ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఓటర్ ఐడి కార్డ్ )తీసుకొని వారి ఓటర్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని, ప్రతి ఒక్క డివిజన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరూ అన్ని డివిజన్లో తిరిగి తీసుకోవాలని, అలాగే రాబోయే కార్పొరేటర్ ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి డివిజన్లో తిరుగుతూ, రామగుండం అభివృద్ధి గురించి ప్రతి ఒక్కరికి అర్థం అయ్యేలా చెప్పాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వార్షికోత్సవంలో భాగంగా జిల్లా పోలీసువారి ఆధ్వర్యంలో నేడు 6:30 నుండి 8 గంటలకు ఫారెస్ట్ ఆఫీస్ నుండి హరిత రిసార్ట్ వరకు సైకిల్ ర్యాలీ ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (జనం రిపోర్టర్ ) వికారాబాద్ జిల్లా పట్టణ కేంద్రంలోని ఫారెస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో లో రేపు ఉదయం 6:30 నుండి 8.00 గంటల వరకు వికారాబాద్ పట్టణం లోని వికారాబాద్ జిల్లా ఫారెస్ట్ ఆఫీస్ దగ్గర నుండి హరిత రిసార్ట్స్ వరకు సైకిల్ ర్యాలీ మరియు 3 కిలోమీటర్ల రన్నింగ్ కార్యక్రమం మరియు ఉదయం 10.30 గంటల నుండి 2.00 గంటల వరకు జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో రక్తదాన శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది. యువకులు, విద్యార్థులు, జిల్లా ప్రజలు ఇట్టి కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలనీ జిల్లా ఎస్పీ తెలిపారు.

# తెలుగు యువత నాయకుడు తోరటి మృతి.




పొన్నూరు అక్టోబర్ 24. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పెదకాకాని మండలం పెదకాకాని గ్రామం రజకపాలెంనకు చెందిన తెలుగుయువత నాయకులు తోరటి గోపి (34) బుధవారం రాత్రి అనారోగ్య కారణంగా మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ గురువారం గోపి గృహానికి వెళ్లి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొనడంతో వ్యక్తి మృతి



రేపల్లె అక్టోబర్ 24 జనం రిపోర్టర్ లారీ ఢీకొనడంతో ఓ యువకుడుని గద్దినసంఘటన పట్టణంలోని పెద్ద మసీద్ సెంటర్ పరిసర ప్రాంతంలో చోటుచేసుకుందని ఎస్సై రాజశేఖర్ తెలియజేశారు గురువారం ఉదయం 11 గంటలకు రేపల్లె పట్టణం లోని పెద్ద మసీదు దగ్గర భట్టిప్రోలు మండలము లోని పల్లెకోన గ్రామానికి చెందిన గుఱ్ఱం శ్రీనివాస్ 45 అను అతనిని ఏపీ 07 %ు ు% 7767 నంబర్ గల లారీ గుద్దడము వలన కలిగిన రక్త గాయముల కారణముగా అక్కడికక్కడే చనిపోయి నాడు అని మృతుని తమ్ముడు వేంకటేశ్వర రావు ఇచ్చిన పిర్యాదు చేశారని తెలియజేశారు ఈ మేరకు సీఐ మల్లికార్జునరావు అదేశముల మేరకు యస్ ఐ రాజ శేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమన్నాను మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలోని మార్చురీకి తరలించడం జరిగిందన్నారు

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY **SIRASALA SURESH KUMAR**, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: **APTEL/2023/86845**, E-Mail:**janamnews19@gmail.com**